కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : మంగళవారం 3 సెప్టెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 151, పేజీలు 7, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

### పార్టీ కార్యాలయంలో ప్రారంభించిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్) భారతీయ జనతా పార్టీ జాతీయ సభ్యత్వ నమోదు కార్యక్రమం 'సంఘటన్ పర్వ, సదస్యత అభియాన్ 2024'ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోమవారం ప్రారంభించారు. ఢల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హెూం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర అగ్రనేతలు పాల్గొన్నారు. బీజేపీ ప్రపంచంలోనే ..మిగతా 2లో



2

## హసీనాను బంగ్లాకు అప్పగించాల్సిందే

### మరోమారు అక్కసు వెళ్లగక్కిన బంగ్లాదేశ్

# మేఘం బద్దలైంది... ఊరు ఏరు.... ఒక్కటైంది

### విలవిల్లాడిన విజయవాడ.. నీట మునిగిన ఖమ్మం వరంగల్



## ప్రతి కుటుంబానికి పదివేల సాయం

### పాడి పశువులు నష్టపోయిన వారికి ఆర్థిక సాయం

- ఇళ్లు కోల్పోయిన వారికి పీఎం ఆవాస్ యోజన కింద ఇళ్ల నిర్మాణం
- వరదల్లో ధృవపత్రాలు పోగొట్టుకున్న వారికి మళ్లీ ఒరిజినల్స్
- మీ కష్టాలను గట్టెక్కించే బాధ్యత మాదే
- ఖమ్మం వరద ప్రాంతాల్లో పర్యటించిన రేవంత్ రెడ్డి

2



## ఫామ్ హౌజ్‌కే... ప్రతిపక్ష నేత పరిమితం

- విదేశాల్లో విలాసాల మధ్య గడుపుతున్న కేటీఆర్
- వాస్తవాలకు విరుద్ధంగా
- ట్విట్టర్‌లో మాట్లాడుతున్నారు
- అకాల నష్టాన్ని జాతీయ విపత్తుగా గుర్తించండి
- వరదప్రాంతాల్లో పర్యటించండని ప్రధానికి లేఖ
- పంట నష్టపోయిన ఎకరాకు పదివేల ఆర్థిక సాయం
- వరదలపై అధికారులు, మంత్రులతో రేవంత్ సమీక్ష



2

## తెలంగాణ ప్రాజెక్టులకు జలకళ

### నిండుకుండల్లా మారిన పలు జలాశయాలు



2





## నిద్రాహారాలు మాని.. నిరంతరం ప్రజల మధ్య

### భరోసా కల్పిస్తున్న బాబు

- విజయవాడకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు
- ప్రత్యేక విమానంలో పవర్ బోట్లు రాక
- పడవల ద్వారా ముంపు ప్రాంతంలో ఆహారం పంపిణీ
- పాల ప్యాకెట్లు ఆహారం, నీళ్ల బాటిల్స్ పంపిణీ
- లక్ష మందికి టిఫిన్, భోజనం అందజేస్తున్న హెూటల్స్

విజయవాడ సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్) ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నం ఫలించింది. విజయవాడకు పవర్ బోట్స్, ఎన్డీఆర్ ఎఫ్ బృందాలు చేరుకున్నాయి. కేంద్రంతో చంద్రబాబు సహాయక చర్యల విషయమై మాట్లాడారు. పవర్ బోట్స్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ఏపీకి పంపించాలని ..మిగతా 2లో



## వరద సహాయక చర్యలపై... చేతులెత్తేసిన ప్రభుత్వం

### ట్విట్టర్ ద్వారా కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్ సెప్టెంబర్ 2(నిఘా న్యూస్) భారీ వర్షాల కారణంగా ముంచెత్తిన వరదల సమయంలో సహాయక చర్యలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా వరదలో రాణి, వారి ముగ్గురు పిల్లలు చిక్కుకుంటే ప్రభుత్వం స్పందించదు. మధిర నుంచి వారి బంధువులు గజ ఈతగాళ్లని రప్పించి వారే ప్రాణాలు కాపాడుకోవాలి. ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుంటే ఒక జేసీబీ డ్రైవర్ సోదరుడు తన ప్రాణాలకు తెగించి 9 మంది ప్రాణాలను కాపాడాలి. ధైర్యం చెప్పి రక్షించాల్సిన మంత్రులు, చివరికి దేవుడే దిక్కు అని చేతులెత్తేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రూ. 25 లక్షల నష్టపరిహారం డిమాండ్ చేస్తారు. ఇప్పుడు రూ. 5లక్షలు ఇచ్చి చేతులు దులుపుకుంటారా. ప్రతిపక్షాలు ఎన్ని ప్రజాసమస్యలు ఎత్తి చూపినా స్పందించరు. వరదలతో ..మిగతా 2లో

## లక్షల్లో బాధితులు ఉంటే... పునరావాస కేంద్రాలు ఆరేనా

### వరద ప్రమాద హెచ్చరికలపై నిర్లక్ష్యం

ముందుస్తు చర్యలు తీసుకోవడంలో విఫలం

వరద ప్రాంతాల్లో పర్యటించిన వైఎస్ జగన్



విజయవాడ సెప్టెంబర్ 2(నిఘా న్యూస్) వర్షాలపై వాతావరణ శాఖ హెచ్చరికలను చంద్రబాబు ప్రభుత్వం బేఖాతరు చేసిందని వైకాపా అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మండిపడ్డారు. అలాగే, వరద బాధితులను ఆదుకోవడంలో కూడా కూటమి సర్కార్ విఫలమైందన్నారు. వర్షాలపై ప్రభుత్వం సరైన ప్లాన్ చేసి ఉంటే ఇంత తీవ్ర పరిస్థితులు ఉండేవి కాదని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ తీరుపై ప్రజలకు చంద్రబాబు ..మిగతా 2లో



## వైసీపీ పాపాలకే... విజయవాడ బలైంది

### చంద్రబాబు ముందు చూపుతోనే విజయవాడ సురక్షితం

ఎప్పుడూ లేనంతంగా కృష్ణాకు వరదపోటు

బుడమేరుకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు

మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్) గత 5 ఐదేళ్లలో వైసీపీ పాలకుల తప్పులు, పాపాలకు మనం బాధితులమయ్యామని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. అమరావతిపై దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని చెప్పారు. అమరావతిపై విషం చిమ్మడం వైసీపీకి మొదట్నుంచీ అలవాటేనని విమర్శలు చేశారు. రాజధాని అమరావతికి ఎలాంటి ప్రమాదం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వంపై దుష్ప్రచారానికి వైసీపీ కుయుక్తులు పన్నుతోందని ఆరోపణలు చేశారు. అమరావతి ముంపు ప్రాంతమనే జగన్ దుష్ప్రచారానికి కొందరు యత్నం చేస్తున్నారని విమర్శలు చేశారు. కొన్ని ..మిగతా 2లో

## విజయవాడ-హైదరాబాద్... రహదారి పునరుద్ధరణ

### వాహనాల రాక పోకలకు అనుమతి



అమరావతి సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్) ఏపీలో భారీ వర్షాలు, వరదలు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. ముఖ్యంగా విజయవాడ పరిసర ప్రాంత ప్రజలు ఎంతగానో ఇబ్బంది పడ్డారు. వరదల రోడ్లపైకి రావడంతో విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై రాకపోకలు కూడా నిలిచి పోయాయి. దాదాపు 30 గంటల ..మిగతా 2లో

## తొలగని వర్షాల ముప్పు

### ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే

వాతావరణ శాఖాధికారుల హెచ్చరిక



హైదరాబాద్ సెప్టెంబర్ 2(నిఘా న్యూస్) తెలంగాణలో కూడా వర్షాలు బీభత్సం సృష్టించాయి. హైదరాబాద్ సహా అన్ని జిల్లాల్లో వానలు ఏకదాటిగా కురుస్తుండటంతో చాలా ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఖమ్మం జిల్లా మరింతగా నష్టపోయింది. దీంతో అధికారులు ఖమ్మం జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టారు. దాదాపు 9 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ..మిగతా 2లో

## హైడ్రా కూల్చివేతలకు బ్రేక్

### వర్షాల కారణంగా పనుల నిలిపివేత

చెరువుల ఫుల్ ట్యాంక్ లెవెల్‌ను పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్

హైదరాబాద్ సెప్టెంబర్ 2(నిఘా న్యూస్) చెరువులు, నాలాలు కబ్జా చేసి నిర్మించిన కట్టడాలను హైడ్రా కూల్చివేయడం రాష్ట్రంలో సంచలనంగా మారింది. అయితే ప్రస్తుతం కూల్చివేతలకు హైడ్రా కాస్త బ్రేక్ ఇచ్చింది. భారీ వర్షాల ..మిగతా 2లో



## నేటి నుంచి రైళ్లు నడిపే యత్నం

### మానుకోటలో రైల్వే పనుల పునరుద్ధరణ

నేటి సాయంత్రానికి పూర్తయ్యే అవకాశం



2

# మేఘం బద్దలైంది... ఊరు ఏరు... ఒక్కటైంది

## ప్రతి కుటుంబానికి పదివేల సాయం

ఖమ్మం సెప్టెంబర్ 2(నిఘా న్యూస్) వరద ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.ఇది చాలా బాధాకరమైన సందర్భం భారీ వర్షం వరద మీ జీవితల్లో విషాదాన్ని తెచ్చిపెట్టింది అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరద బాధితులను ఉద్దేశించి ఆవేదన వ్యక్తం చేశారు.వరద బాధితుల కుటుంబాలకు అందుబాటులో ఉండి కష్టాలను గట్టెక్కించే బాధ్యత తమదేనన్నారు.ఖమ్మం వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రులతో కలిసి సీఎం సోమవారం పర్యటించారు.అనంతరం ఆయన ప్రాణ,ఆర్థిక నష్టానికి ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. పాడి పశువులు,గొర్రెలు,మేకలు నష్టపోయిన వారికి ఆర్థిక సాయం ఇస్తామన్నారు. వరదల్లో ధృవపత్రాలు పోగొట్టుకున్న వారికి మళ్లీ ఒరిజినల్స్ ఇస్తామని వెల్లడించారు.రెవెన్యూ సిబ్బంది ఇంటింటికి వెళ్లి వరద నష్టాన్ని అంచనా వేయాలని నష్టం అంచనా నివేదిక ఆధారంగా పరిహారం అందిస్తామన్నారు.వరద బాధితులకు తక్షణ రూ.10 వేల ఆర్థిక సాయం అందిస్తామన్నారు.వరదల్లో మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం ఇస్తామని ప్రకటించారు.పశువులు మరణిస్తే రూ.50 వేలు గొర్రెలు,మేకలు కోల్పోయిన వారికి రూ.5 వేల చొప్పున ఇస్తామన్నారు.ఇళ్లు కోల్పోయిన వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్లను నిర్మిస్తామన్నారు. సీఎం వెంట ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ రఘురాం రెడ్డి ఉన్నారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, మంత్రులు, అధికారులు రోజంతా వరద బాధితుల కోసమే కష్టపడుతున్నారన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిద్ర లేకుండా శ్రమిస్తున్నారని తెలిపారు.దాదాపు గత డెబ్బై ఏళ్లలో ఇంతటి వర్షాన్ని చూడలేదని పెద్దలు చెబుతుంటే తెలిసిందన్నారు. భారీ వర్షాల వల్ల రాజీవ్ గృహకల్పలో నివసిస్తున్న వందలాది కుటుంబాలు నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.కష్టపడి కొనుకున్న నిత్యావసర వస్తువులు సహా అన్నీ నీటి పాలయ్యాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి కుటుంబానికి బియ్యం, ఉప్పు, పప్పులు, మంచినీరు అందించాలని కలెక్టర్‌ను ఆదేశించినట్లు చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేలు వరద నష్టాన్ని అంచనా వేస్తారన్నారు.ఖమ్మం వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ధైర్యం చెప్పారు.

## నిద్రాహారాలు మాని.. నిరంతరం ప్రజల మధ్య

మొదటి పేజీ తరువాయి...

కోరారు. దీంతో వివిధ రాష్ట్రాల నుంచి విజయవాడకు కేంద్రం బోట్స్‌ను పంపించింది. మరోవైపు లుధియానా నుంచి ఆర్మీ విమానంలో గన్నవరం విమానాశ్రయానికి ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు చేరుకున్నాయి. అక్కడి నుంచి ఆర్మీ హెలికాప్టర్‌లో బోట్లతో విజయవాడ వరద ప్రాంతాల్లోకి వెళ్లాయి. సుమారు 100 మందితో ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు విజయవాడకు చేరుకున్నాయి. బోట్స్ ద్వారా సింగ్ నగర్ ముంపు ప్రాంతంలో ఆహారం పంపిణీ చేయడం జరిగింది. పెద్ద ఎత్తున బోట్స్ రావడంతో ఇళ్ల నుంచి బాధితులను బయటకు తెచ్చే పనులను వేగవంతంచేయడం జరిగింది. పునరావాస కేంద్రాలకు వెళ్లే వాళ్లకు దుస్తులు కూడా ఇవ్వాలని సీఎం సూచించారు. పాల ప్యాకెట్లు, ఆహారం, నీళ్ళ బాటిల్స్‌ను ప్రభుత్వం అందిస్తోంది. ప్రైవేటు హెూటల్స్, దుర్గ గుడి, అక్షయ పాత్రల ద్వారా ప్రభుత్వం ఆహారం సమకూర్చుతోంది. ముంపు ప్రాంతాల్లో మరోసారి పర్యటనతో సహాయక చర్యలను చంద్రబాబు పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి నిరంతర సవిరీక్షలు, మానిటరింగ్ సత్ఫలితాన్నిస్తున్నాయి. చంద్రబాబు సూచనలతో అధికార యంత్రాంగం సైతం చురుకుగా పనులు నిర్వర్తిస్తోంది. నిరంతర పర్యవేక్షణతో ఉదయం వరకూ ఆహారం సిద్ధం చేసి అధికారులు పంపిణీ చేస్తున్నారు. స్వయంగా ముఖ్యమంత్రి ముంపు ప్రాంతాల్లో రాత్రంతా తిరగడంతో వేగం పుంజుకుని సహాయక చర్యలను చేపట్టడం జరిగింది. మొత్తానికి చంద్రబాబు అయితే రాత్రి నుంచి విజయవాడలోనే ఉంటూ నిద్రాహారాలు మాని మరీ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. అలాగే ఎప్పటికప్పుడు సవిరీక్షలు నిర్వహిస్తూ అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. రాత్రి ఇంటింటికీ వెళ్లి మరీ చంద్రబాబు బాధితులను పరామర్శించారు. జనాలకు తామున్నామనే ధైర్యం కల్పించారు. మరోవైపు శేష సాయి కల్యాణ మండపంలో లక్షల మంది వరద బాధితులకు ఆంధ్రప్రదేశ్ హెూటల్స్ రంగం, విజయవాడ హెూటల్స్ ఫుడ్ తయారు చేస్తున్నాయి. లక్ష మందికి టిఫిన్, లక్ష మందికి భోజనాన్ని హెూటల్స్ యంత్రాంగం అందిస్తోంది. రాత్రి నుంచి హుటాహుటిన వరద ప్రాంతాలకు ఫుడ్ సప్లై చేస్తోంది. ఇలా ఎవరికి తగినట్టుగా వారు సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు.

## ఫామ్ హౌజ్‌కే... ప్రతిపక్ష నేత పరిమితం

హైదరాబాద్ సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్) తెలంగాణలోని వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. వరదలను జాతీయ విపత్తుగా పరిగణించాలని అందులో పేర్కొన్నారు. రాష్ట్రానికి తక్షణ సాయం అందజేయాలని లేఖలో కోరారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య లేకుండా కమిషనర్లు చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన సవిరీక్షలో ఆయన మాట్లాడారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఖమ్మంలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి రోడ్డు మార్గంలో బయలు దేరారు. మార్గమధ్యలో కోదాడలో ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలించనున్నారు. రాత్రి ఖమ్మంలో బస చేయనున్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలో సీఎం పర్యటించనున్నారు. తెలంగాణలో వరద సాయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవిరీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పెంచుతూ కీలక ప్రకటన చేశారు. వరదల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం 4 లక్షల నుంచి 5 లక్షలకు పెంచుతూ సీఎం నిర్ణయం తీసుకున్నారు. సోమవారం కమాండ్ కంట్రోల్ రూంలో వర్షాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత కేసిఆర్ తీరును ఆయన విమర్శించారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే ప్రతిపక్ష నేత ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యారని విమర్శించారు. అదేవిధంగా విదేశాలలో విలాసాల్లో మునిగి తేలుతున్న కేటీఆర్ వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. చనిపోయిన పాడి గేదెలు ఒక్కో దానికి ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ. 30 వేల నుంచి రూ. 50 వేలకు పెంచాలని, మరణించిన మేకలు, గొర్రెలకు ఒక్కోదానికి ఇచ్చే రూ. 3 వేల సాయం రూ.5 వేలకు పెంచాలని సీఎం ఆదేశించారు. తక్షణం బాధిత కుటుంబాలకు అందించాలని సూచించారు. వర్షాలు, వరదల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న పంటలకు ఒక్కో ఎకరానికి రూ. 10 వేల చొప్పున పంట నష్ట పరిహారం అందించేందుకు తక్షణ ఏర్పాట్లు చేయలని ఆదేశించారు. కంటింజెన్సీ ఫండ్ కింద ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లా కలెక్టర్లకు ఒక్కొక్కరికి రూ.5 కోట్లు వెంటనే విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్రంలోనే కాకుండా, జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూంలు 24 గంటలు పని చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, వెంటనే క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని చెప్పారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, నిత్యావసర వస్తువుల పంపిణీ,, సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. భారీ వర్షాలు, వరదలతో వాటిల్లిన నష్టంపై అన్ని విభాగాల నుంచి ప్రాథమిక నివేదికలు తెప్పించి, కేంద్ర ప్రభుత్వం నుంచి తక్షణ సాయం కోరేందుకు నివేదికను సమర్పించాలని ఆదేశించారు. రాష్ట్రంలో జరిగిన ఈ ప్రకృతి వైపరీత్యాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ లేఖ రాయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ అధికార బృందాలతో పాటు స్వయంగా ప్రధాన మంత్రి ఈ విపత్తును పరిశీలించేందుకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తెలంగాణ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. 25 పెద్ద టవర్లు కూలిపోయినప్పటికీ విద్యుత్తు సిబ్బంది వెంటనే కరెంట్ సరఫరాను పునరుద్ధరించారని గుర్తు చేశారు. అదే విధంగా 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్తు సమస్యలు, ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని గుర్తించి తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించి నష్టాలను నివారించాలని చెప్పారు. వాగులు, వంకలు పొర్లుతున్న దృష్ట్యా దెబ్బతిన్న రోడ్లు, వరద ప్రవహిస్తున్న రోడ్లపై నుంచి ఎవరూ దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. రెవిన్యూ, పోలీసు, ఇతర విభాగాల అధికారులు బృందాలు ఏర్పడి అన్ని చోట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రాజెక్టులకు జలకళ

హైదరాబాద్ సెప్టెంబర్ 2(నిఘా న్యూస్) బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు తెలంగాణ వ్యాప్తంగా ప్రాజెక్టులకు వరదనీరు పోటెత్తుతోంది. ఎగువ నుంచి వస్తున్న భారీ వరదనీటితో ప్రాజెక్టులు నిండుకుండను తలపిస్తున్నాయి. దీంతో ప్రాజెక్టుల వద్ద జలకళ సంతరించుకుంది. పెద్దఎత్తున వరదనీరు పోటెత్తడంతో పలు ప్రాజెక్టుల గేట్లను ఎత్తి అధికారులు నీటిని దిగువకు వదులుతున్నారు. తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం త్రివేణీ సంగమం వద్ద గోదావరి, ప్రాణహిత నదులు పరవళ్ళు తొక్కుతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ఉభయ నదులు ఉగ్రరూపం దాల్చాయి. తెలంగాణతో పాటు అటు మహారాష్ట్ర, ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలోకి భారీగా వరద వచ్చి చేరుతుంది. గోదావరి, ప్రాణహిత నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. నదీ ప్రవాహం పుష్కరఘాట్ ల మెట్లను తాకుతూ వెళ్తోంది. త్రివేణీ సంగమం వద్ద నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతోంది. కాళేశ్వరం త్రివేణి సంగమం పుష్కర ఘాట్లను తాకుతూ 7.530 విరీటర్ల మేర వరద ప్రవాహం కొనసాగుతుంది. అటు, కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్మీ మేడిగడ్డ బ్యారేజ్ కి 3,51,970క్యూసెక్కుల వరద ప్రవాహం రాగ, అంతే స్థాయిలో 85 గేట్ల ద్వారా అధికారులు దిగువకు నీటిని వదులుతున్నారు. నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీ వరద ప్రవాహం కొనసాగుతోంది. పెద్దఎత్తున వరదనీరు చేరడంతో ప్రాజెక్టు 26గేట్లు ఎత్తి అధికారులు దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు ఇన్‌ఫ్లోలో, ఔట్ ఫ్లోలో 5,42, 279క్యూసెక్కులుగా ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 590అడుగులు కాగా ప్రస్తుతం 587.20అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు నీటి సామర్థ్యం 312టీఎంసీలు కాగా ప్రస్తుతం 305.62టీఎంసీలు చేరింది. నల్గొండ జిల్లాలోని మూసీ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఇన్ ఫ్లోలో 15,783క్యూసెక్కులు కాగా.. ప్రాజెక్టు నాలుగు గేట్లు 4అడుగుల మేర ఎత్తి 10,025 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 4.46టీఎంసీలు కాగా ప్రస్తుతం 3.805టీఎంసీలకు చేరింది. అలాగే ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు కాగా ప్రస్తుతం 642.45అడుగులకు చేరుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి నది 27.3 అడుగుల మేర ప్రవహిస్తోంది. తాలిపేరు ప్రాజెక్ట్ 25గేట్లు ఎత్తి 33,175క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు ఇన్ ఫ్లోలో 31,537క్యూసెక్కులుగా ఉంది.నిర్మల్ జిల్లాలోని స్వర్ణ ప్రాజెక్టుకు 9,000క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు 2గేట్లు ఎత్తి 10వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1,183అడుగులు కాగా ప్రస్తుతం 1,183అడుగులకు చేరుకుంది. మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు వరదనీరు భారీగా చేరుతోంది. ఇన్ ఎ÷%-%లో 3.75లక్షల క్యూసెక్కులు కాగా ప్రాజెక్టు 45గేట్లు ఎత్తి 4.10లక్షల క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు నీటి సామర్థ్యం 9.657టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 7.952టీఎంసీలకు చేరుకుంది. అలాగే పూర్తిస్థాయి నీటిమట్టం 318.516విరీటర్లు కాగా.. ప్రస్తుతం నీటిమట్టం 317.660విరీటర్లకు చేరుకుంది. మహబూబ్‌నగర్ జిల్లాలోని మరో ప్రాజెక్టు కోయిల్ సాగర్. ఈ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఇన్ ఫ్లోలో 18వేల క్యూసెక్కులు కాగా 5గేట్లు ఎత్తి 10,500క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 2.270టీఎంసీలు కాగా ప్రస్తుతం 1.008టీఎంసీలకు చేరుకుంది. మంచిర్యాల జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వస్తోంది. ఇన్ ఫ్లో 5.8లక్షల క్యూసెక్కులు కాగా ప్రాజెక్టు 30గేట్లు ఎత్తి 5లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 20.175టీఎంసీలు ఉండగా ప్రస్తుతం 18.8139టీఎంసీలకు చేరుకుంది. దీంతో దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు. నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టుకు భారీగా వరదనీరు చేరుతోంది. ప్రాజెక్టు ఇన్ ఫ్లోలో 1.31లక్షల క్యూసెక్కులు ఉండగా 18గేట్లు ఎత్తి 2.19లక్షల క్యూసెక్కులు దిగువకు విడిచిపెడుతున్నారు.

### వరద సహాయక చర్యలపై...
## చేతులెత్తేసిన ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి...

సతమతమవుతున్న ప్రజలు సాయం కోరితే లాఠీచార్జీలతో వారిని హింసిస్తారా, సిగ్గు తెచ్చు కోండి ముఖ్యమంత్రి అంటూ కేటీఆర్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పం దించారు. సెక్రటేరియట్‌లోని వరద సహాయ కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదులు వెల్లువెత్తున్నాయి. ఆదివారం నుంచి ఇప్పటి వరకు 120 ఫిర్యాదులు అందాయి. అత్యధికంగా ఖమ్మం జిల్లా నుంచే వచ్చాయి. ఆయా జిల్లాల్లో పరిస్థితుల మేరకు ఇప్పటి వరకు 69 పునరావాస కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు 2,761 మందికి పునరావాస కేంద్రంలో ఆశ్రయం కల్పించారు.

## విజయవాడ-హైదరాబాద్ రహదారి పునరుద్ధరణ

మొదటి పేజీ తరువాయి...

తర్వాత ఉపశమనం దక్కింది. రాకపోకలు పునరుద్ధరణ జరిగింది. విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిపై రాకపోకలను అధికారులు పునరుద్ధరించారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరం వద్ద వరద ప్రవాహం తగ్గింది. దీంతో ఒక్కొకటిగా వాహనాలను అధికారులు అనుమతి ఇస్తున్నారు. గడిచిన 30 గంటలుగా జాతీయ రహదారిపై రాకపోకలు నిలిచిన విషయం తెలిసిందే. నిన్న మధ్యాహ్నం నుంచి జాతీయ రహదారిపై రాకపోకలు పూర్తిగా బంద్ అయ్యాయి. పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్లపై నిలిచి ఉండడంతో అధికారులు అనుమతి ఇస్తున్నారు.

### నేటినుంచి
## రైళ్లు నడిపే యత్నం

మహబూబాబాద్ సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్) తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల కు పలుచోట్ల వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కేసముద్రం మండలంలోని ఇంటికన్నె-కేసముద్రం రైల్వేస్టేషన్ల మధ్య రైల్వే ట్రాక్ శనివారం రాత్రి కొట్టుకుపోయింది. దీంతో పలు రైళ్లు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. రైళ్ల రాకపోకలు యథావిధిగా కొనసాగించేందుకు రైల్వే అధికారులు, సిబ్బంది యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మరమ్మతు పనులు ప్రారంభించారు. ప్రత్యేక రైళ్లలో కాజీపేట నుంచి ఇసుక బస్తాలు, సిమెంట్, కంకర తెప్పించారు. రాత్రి, పగలు 300 మంది కార్మికులు రెండు భారీ క్రేన్ల సాయంతో పనులు కొనసాగించారు. ప్రస్తుతం 50 శాతం మేరకు పనులు పూర్తి చేశారు. వాతావరణం అనుకూలిస్తే ఈ రోజు పనులు పూర్తి చేసి మంగళవారం నుంచి రైళ్ల రాకపోకలను పునరుద్ధరించనున్నట్లు సమాచారం. దక్షిణమధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ మరమ్మతులు జరుగుతున్న రైల్వే ట్రాక్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

## తొలగని వర్షాల ముప్పు

మొదటి పేజీ తరువాయి...

ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఆ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి నారాయణపేట, గద్వాల జిల్లాలకు అధికారులు రెడ్ అలర్ట్ ప్రకటించారు. 20 సెంటీ విరీటర్లకుపైగా వర్షపాత నమోదు అయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. కుమ్రం భీం, మంచిర్యాల, జగిత్యాల, జయశంకర్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హనుమకొండ, జనగామ, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, మెదర్ జిల్లా ఎల్లో అలర్ట్ హెచ్చరికలు అధికారులు జారీ చేశారు. రెడ్ అలర్ట్ జారీ అయిన జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖాధికారులు సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే కురిసిన వానలకు పలు ప్రాంతాలు నీట మునిగాయని, ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల వల్ల వరదలు మరింత పెరిగే ప్రమాదం ఉందని చెబుతున్నారు. అందుకే ప్రయాణాలు, ఇతర పనులు వాయిదా వేసుకోవాలని సూచిస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా కురిసిన వర్షాలకు ఇప్పటి వరకు దాదాపు పదిమంది వరకు మృతి చెందారు. భారీగా కురిసిన వర్షాలకు జలాశయాలు నిండుకుండలను తలపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. తెలంగాణలో భారీ నష్టం ఖమ్మం జిల్లాకు జరిగిందని అధికారులు అభిప్రాయ పడుతున్నారు. ఆ జిల్లాలో వరద బీభత్సానికి జనజీవనం పూర్తిగా అస్తవ్యస్థమైంది. మున్నేరు వాగు ధాటికి దిగువ ప్రాంతాలు నీట మునిగిపోయాయి. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అక్కడే ఉంటూ పరిస్థితులపై సవిరీక్ష చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో చాలా కాలనీలు ఇంకా నీటిలోనే ఉన్నాయి. పాలేరు వాగు ప్రవాహం ధాటికి కోదాడ సవిరీపంలోని రామాపురం వద్ద ఉన్న క్రాస్ రోడ్ల బ్రిడ్జి తెగిపోయింది. దీంతో ఏపీకి వెళ్లే వాహనాలన్నీ నిలిచిపోయాయి. ఇరు ప్రాంతాల మధ్య రాకపోకలపై తీవ్ర ప్రభావం పడిరది. భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. అటు వర్షాల ధాటికి సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి కూడా ఆగిపోయింది. వర్షాలు భారీగా కురిసే ప్రమాదం ఉందని గ్రహించిన అధికారులు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తూ ఉంది. దీంతో వాగులో గొర్రెల కాపరులు కొట్టుకు పోయారు. వాగు ఉద్ధృతి ఒక్కసారిగా పెరగడంతో చంద్రయ్య, అంకుష్ జారిపడిపోయారు. వాళ్లిద్దరిని స్థానికులు అతి కష్టమ్మీద కాపాడారు. వాళ్లను కాపాడినప్పటికీ 80 గొర్రెలు మాత్రం వాగులో చిక్కుకున్నాయి.

### వైసీపీ పాపాలకే...
## విజయవాడ బలైంది

మొదటి పేజీ తరువాయి...

పేటీఎం బృందాలు, పెయిడ్ ఛానళ్లు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. 11.5 లక్షల క్యూసెక్కులు పోటెత్తినా అమరావతి చెక్కుచెదరలేదని అన్నారు. ప్రకాశం బ్యారేజీకి 4 బోట్లు కొట్టుకురావడం వెనుక వైసీపీ కుట్ర ఉండొచ్చని అన్నారు. వైసీపీ నేతలు దుర్మార్గం చేయగల ఘనులేనని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఇది జగన్ ప్రభుత్వ పాలనా వైఫల్యమని చెప్పారు. బుడమేరును 35 వేల క్యుసిక్‌లకు పెంచాలని టీడీపీ హయాంలో నిర్ణయించామని తెలిపారు. కేవలం 25 వేల క్యుసిక్ వరద నీరు వస్తే శాంతినగర్ వద్ద 3 చోట్ల బ్రీఛ్ అయ్యిందని తెలిపారు. మంతెన సత్యనారాయణ రాజు ఆశ్రమం వద్ద ఔట్ స్లూయిస్ 75 శాతం సరిచేశామని తెలిపారు. అక్కడ ఆ గేట్లకు కనీసం గ్రీజ్ పెట్టకపోవడం వల్ల ఆ గేట్లు కొట్టుకుపోయాయని అన్నారు. 69 నెంబరు గేట్ వద్ద కౌంటర్ వెయిట్ డ్యామేజ్ అయిందని చెప్పారు. దాన్ని తిరిగి కన్నయ్య నాయుడు ద్వారా ఆయన్ను రప్పించి గేట్‌ను రిపేర్ చేయిస్తామని తెలిపారు. ఆ గేట్ కౌంటర్ వెయిట్‌ను రిపేర్ చేస్తామని అన్నారు. ఫ్లడ్ తగ్గితే గేట్‌ను క్లోజ్ చేయాల్సిన అవసరం లేదని చెప్పారు. 2,3 నెలల్లో కురవాల్సిన వర్షం తక్కువ గంటల్లో 24 గంటల్లో కురవడం వల్ల ప్రమాదం సంభవించిందని వివరించారు. వరద ప్రభావం లేని జిల్లాల మంత్రులకు ఇక్కడ బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. అన్ని సరిహద్దు జిల్లాల నుంచి ఫుడ్ పాకెట్స్ అందించాలని నిర్ణయించామని అన్నారు. ఇంత ఎఫెక్టివ్‌గా ప్రభుత్వం పనిచేస్తుంటే వైసీపీ నేతలు ఇష్టానుసారం మాట్లడుతున్నారని మండిపడ్డారు. బోటులు వచ్చి ప్రకాశం బ్యారేజీకి తగలడం వెనుక కుట్ర ఉందమోనని చెప్పారు.. ఇప్పుడు తమ ప్రయారిటీ కాదని చెప్పారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడం తమ లక్ష్యమని చెప్పారు. ఫేక్, పేటీఎం న్యూస్ విరీరు నమ్మొద్దని అన్నారు. ప్రజలు పిలిస్తే పలికే విధంగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా రాజధానిపై వైసీపీది విష ప్రచారమని విమర్శలు చేశారు. ఆయన ప్రతిపక్షంలో ఓకే అని తర్వాత మూడు ముక్కలాట ఆడారని అన్నారు. హైదరాబాద్, చెన్నై చిన్న వర్షానికి మునిగి పోతున్నాయన్నారు. అమరావతి ముంపు లేని ప్రాంతమని స్పష్టం చేశారు. అబద్దాలు, అసత్యాలు నిత్యం వైసీపీ చెబుతోందని విమర్శలు చేశారు. ప్రకాశం బ్యారేజి విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పారు. ఫ్లడ్ తగ్గితే గేట్ క్లోజ్ చేయడానికి ఇబ్బంది లేదని అన్నారు. ప్రకాశం బ్యారేజ్‌ను అనుకొని విజయవాడ, గుంటూరు, సిటీ ప్రజలు ఉన్నారని తెలిపారు. సాయం అందించడంలో ఆలస్యం లేకుండా చూస్తున్నామని చెప్పారు. పులిచింతల, ప్రకాశం బ్యారేజికి మధ్య లోకల్ క్యాచ్ మెంట్ నుంచి 5 లక్షల క్యూసిక్‌లు వచ్చాయన్నారు. ఫ్యూచర్‌లో ఇలాంటి ఫ్లడ్ వచ్చినప్పుడు బుడమేరుకు శాశ్వత పరిష్కారం చూడాలని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడిరచారు. 11.80 లక్షల క్యూసెక్కుల వరద నీరు కృష్ణా నదికి వస్తుంది. ఇది కృష్ణానది చరిత్రలోనే అతి ఎక్కువ ఫ్లడ్ అన్నారు.

### హసీనాను బంగ్లాకు
## అప్పగించాల్సిందే

ఢాకా సెప్టెంబర్ 2(నిఘా న్యూస్) బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను భారత్ తమ దేశానికి అప్పగిస్తుందా, లేదా అని అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ప్రశ్నించింది. అంతర్జాతీయ వీడియా వర్గాల తెలిపిన వివరాల ప్రకారం విదేశీ వ్యవహారాల సలహాదారు ఎండీ తౌహిద్ హుస్సేన్ వీరిడియాతో మాట్లాడుతూ హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం ఏమైనా చేస్తుందని పేర్కొన్నారు. ఆమెను బంగ్లాకు అప్పగించాలని భారత్‌ను ఎన్నిసార్లు అడిగినా జవాబు లేదని అసహనం వ్యక్తంచేశారు. హసీనాను అప్పగించాలా, వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత భారత్‌పైనే ఉందని వ్యాఖ్యానించారు. మా న్యాయవ్యవస్థ తలుచుకుంటే ఆమెను ఎలాగైనా తిరిగి తీసుకురావడానికి ప్రయత్నిస్తాం. మనకు భారత్‌తో వివిధ ఒప్పందాలు, చట్టపరమైన పక్రియలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. హసీనా భారత్‌లో ఎక్కడ తలదాచుకున్నారనే విషయం బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వానికి తెలుసా అని వీరిడియా ప్రశ్నించడంతో 'ఆ విషయం భారత్‌ను అడగండి' అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. హసీనా ప్రభుత్వం చేపట్టిన రిజర్వేషన్లపై వ్యతిరేకంగా విద్యార్థులు పెద్దఎత్తున నిరసనలు చేపట్టడంతో ఆమె దేశం వదిలి పారిపోయి, భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే బంగ్లాదేశ్ హసీనా, ఆమె బంధువుల దౌత్య పాస్‌పోర్ట్‌లను రద్దు చేసింది. భారత్‌తో బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సంబంధాల విషయంలో హసీనా అప్పగింత అంశం కీలక పాత్ర పోషిస్తుందని బీఎన్‌పీ (బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ) ఇప్పటికే తేల్చిచెప్పింది. ఈ విషయాన్ని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి మిర్జా ఫఖ్రుల్ ఇస్లాం ఆలంగిర్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆమెకు భారత్‌లోనే ఆశ్రయం కొనసాగితే భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. న్యూఢిల్లీతో బలమైన సంబంధాలను బీఎన్‌పీ కోరుకుంటోందని ఆయన తెలిపారు. హసీనా హయాంలో రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబసభ్యుల మరణాలకు హసీనానే కారణమని ఆరోపిస్తూ పలువురు ఫిర్యాదులు చేశారు. దీంతో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఆమెతో పాటు మాజీ మంత్రులు, అధికారులపై పోలీసులు 31 కేసులు నమోదు చేశారు. మొత్తంగా హసీనా ప్రస్తుతం 53 కేసులు ఎదుర్కొంటున్నారు. వీటిలో 44 హత్య కేసులు, మారణహోమానికి సంబంధించి ఏడు కేసులతో పాటు బీఎన్‌పీ పార్టీ ఊరేగింపు సమయంలో దాడిచేసుకున్న ఘర్షణలో ఆమెపై దాడి కేసు నమోదయ్యింది.

## బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి...

అతిపెద్ద పార్టీ మాత్రమే కాకుండా అత్యంత ప్రజాస్వామిక పార్టీ అని ఈ సందర్భంగా అమిత్‌షా పేర్కొన్నారు. ఏ పార్టీ కూడా బీజేపీలా ఇంత పారదర్శకంగా, నిజాయితీతో సభ్యత్వ నమోదు చేసింది లేదన్నారు. జాతీయ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరైన పార్టీ కార్యకర్తలను జేపీ నడ్డా స్వాగతించారు. దేశ ప్రధాన సేవకుడిగా మోదీ బీజీ షెడ్యూల్‌లో కూడా ఇక్కడకు విచ్చేశారని అన్నారు. ఆయన మనందరికీ స్ఫూర్తి, రోల్ మోడల్ అని ప్రశంసించారు. సంఘటన్ పర్వ్ ఎప్పుడు జరిగినా, ఎన్నడు అవసరమున్నా తన బిజీ సమయంలో కూడా ఆయన కొంత సమయం వెచ్చిస్తుంటారని చెప్పారు. అమిత్‌షా పార్టీ జాతీయ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు కూడా సభ్యత్వ నమోదు ప్రచారానికి ప్రాధాన్యతనిచ్చే వారని గుర్తుచేశారు. సెప్టెంబర్ 2న సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవుతోందని, 88 00 00 2024కు మిస్డ్ ఫోన్ కాల్‌తో సభ్యులు కావచ్చని బీజేపీ ఒక ట్వీట్‌లో తెలిపింది. పార్టీ సీనియర్ నేత అమిత్‌షా సైతం సోమవారం ఉదయం ఒక ట్వీట్‌లో బీజేపీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులకు ఈ రోజు ఎంతో కీలకమైన, శుభదినమని తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద, శక్తవంతమైన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రధానమంత్రి మోదీ, జేపీ నడ్డా ప్రారంభిస్తున్నారని తెలిపారు. బీజేపీ శ్రేయోభిలాషులు, పార్టీ కార్యకర్తలు, దేశవాసులంతా తిరిగి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని పార్టీని సరికొత్త శిఖరాలకు (సభ్యత్వ నమోదును) తీసుకువెళ్లాలని కోరారు.

### లక్షల్లో బాధితులు ఉంటే...
## పునరావాస కేంద్రాలు ఆరేనా

మొదటి పేజీ తరువాయి...

క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సోమవారం వైఎస్ జగన్ పర్యటించారు. విజయవాడలోని సింగ్ నగర్ సహా పలు ప్రాంతాల్లో బాధితులను వైఎస్ జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా నడుము లోతు ఉన్న వరద నీటిలో బాధితులను కలుస్తూ వారికి భరోసా ఇచ్చారు.అనంతరం, వైఎస్ జగన్ విరీడియాతో మాట్లాడుతూ విజయవాడలో దయనీయ పరిస్థితులు ఉన్నాయి. కనీసం తినడానికి తిండి కూడా లేదు. బాధితులకు సరిపడే బోట్లు ప్రభుత్వం ఇవ్వలేదు. చాలీచాలని విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేయడం దారుణం. బాధితులకు రిలీఫ్ క్యాంప్‌లు కూడా లేవు. ఆరు రిలీఫ్ క్యాంపులు మాత్రమే ఉన్నాయి. లక్షల మంది బాధితులకు ఆరు రిలీఫ్ క్యాంపులు ఎలా సరిపోతాయి. ఒక్కరికి కూడా ప్రభుత్వం పైసా సాయం చేయలేదు. తాగడానికి నీరు లేదు. తినేందుకు తిండి కూడా లేదు. బాధితులు ఎక్కడికి వెళ్లాలో దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్నారు. రిలీఫ్ క్యాంపులు ఎక్కడ ఉన్నాయో కూడా వారికి తెలియదు. బాధితులు కన్నీరు పెట్టుకుంటున్నారు. వారి ఆవేదన చంద్రబాబు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని అన్నారు. ప్రభుత్వం స్పందించాల్సిన రీతిలో స్పందించలేదు. గతంలో ఇంతకంటే ఎక్కువగా భారీ వర్షాలు కురిశాయి. కానీ మనుషులు చనిపోయిన పరిస్థితులు ఎప్పుడూ లేవు. వాయుగుండం, వర్షాలు వస్తున్నాయని ఆగస్టు 28వ తేదీనే వాతావరణ శాఖ హెచ్చరించింది. కానీ, హెచ్చరికను కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇవి ప్రభుత్వ తప్పిదం వల్ల వచ్చిన వరదలు. ప్రభుత్వ అజాగ్రత్త వల్లే వరదలు వచ్చాయి. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వ నిర్లక్ష్యంపై చంద్రబాబు క్షమాపణలు చెప్పాలి. బాధితులను ఆదుకుని వారిని సౌకర్యాలు అందించాలి' అని డిమాండ్ చేశారు. 11 లక్షల క్యూసెక్కుల వరద రావడం కొత్తేవిరీ కాదు. గతంలో కూడా ఇదే స్థాయిలో వరదలు వచ్చాయి. వైఎస్సార్‌సీపీ నేతలంతా సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. గతంలో వాలంటీర్లంతా సహాయక చర్యలు అందించేవారు. గతంలో ప్రతీ కుటుంబానికీ ఆర్థిక సహాయం అందించాం. సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలతో గడపగడపకూ సహాయం చేశాం. రిలీఫ్ క్యాంపులను ముందే ఏర్పాటు చేసే వాళ్లం. ఇప్పుడు బాధితులకు ఎక్కడికి పోవాలో తెలియని పరిస్థితి నెలకొంది. చంద్రబాబు ప్రభుత్వం వరదల్లో చిక్కుకున్న ప్రజలను పట్టించుకున్న దాఖలాలే కనిపించడం లేదని వ్యాఖ్యలు చేశారు.

## హైడ్రా కూల్చివేతలకు బ్రేక్

మొదటి పేజీ తరువాయి...

నేపథ్యంలో గ్రేటర్ పరిధిలో మాన్సూన్ సహాయక చర్యల్లో హైడ్రా బృందాలు బిజీ ఉన్నాయి. అలాగే హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కూడా బిజీగా ఉన్నారు. వర్షం ఉన్న సమయంలో వాటర్ లాగిన్ పాయింట్స్, లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. ఆ ప్రాంతాలు నీట మునిగేందుకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. చెరువుల పక్కన నిర్మించిన కాలనీల్లో పర్యటిస్తున్నారు. నీరు ఉన్నప్పుడే ఆ ప్రాంతాలను సందర్శించి మార్క్ చేసుకుంటున్నారు. తర్వాత నోటీసులు అందజేసే అవకాశం ఉంది. అలాగే ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మాణాలు చేపట్టిన వారికి ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు నోటీసులు అందజేస్తున్నారు. నోటీసులు తీసుకున్న వారు వారం రోజుల్లో ఇళ్లు ఖాళీ చేయాలని అందులో స్పష్టం చేశారు. హెచ్‌ఎండీఏ పరిధిలో ఇప్పటికే 200కు పైగా అక్రమ నిర్మాణాలు కూల్చివేసినట్టు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డికి చెందిన ఇల్లు, ఆఫీసుకు కూడా హైడ్రా అధికారులు నోటీసులు అందజేశారు. చట్టం ముందు అందరూ సమానమేనని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత కూల్చివేతల పనిలో హైడ్రా బిజీగా ఉండనుంది.

# పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

### ఎమ్మెల్యే తనయుడు డా.సాయి గణేష్



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** మెలియాపుట్టి, పాతపట్నం, హిరమండలం మండలాల్లో మండల నాయకులు జనసైనికులు ఆహ్వానం మేరకు పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి మండలం వసుంధర, మెలియాపుట్టి మూడు రోజులు జంక్షన్, నందవ, పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం బస్టాండ్, హిరమండలం మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు తనయుడు డాక్టర్ మామిడి సాయి గణేష్ పాల్గొన్నారు. తొలుత ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుడి ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. వసుంధర, నందవ, మెలియాపుట్టి మూడు రోడ్ జంక్షన్ లలో కేక్ కట్ చేశారు. పాతపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ ని కట్ చేశారు. హిర మండల కేంద్రంలో కేక్ ని కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు జనసేన అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# టెక్కలిలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** జనసేనపార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ కూటమి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు సందర్భంగా సోమవారం జనసేనా జిల్లా కార్యదర్శి యాదవ్ ఆధ్వర్యంలో టెక్కలి కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఫలాలు పంపిణీ చేయటం జరిగింది. స్థానిక అంబేద్కర్ కూడలిలో అభయ సంఘం ఫుడ్ బ్యాంక్ వద్ద వృద్ధులకు ఆహార పొట్లాలు పంపిణీ,నరసన్నపేట నియోజక వర్గం జనసేనపార్టీ నాయకులు లుకాలపు రంజిత్ కుమార్,ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయటం జరిగింది. పలు కార్యక్రమంలో పాల్గొని జనసేనపార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు కోసం తెలియజేస్తూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి బాటలో నడవాలంటే ప్రజలు, అన్ని వర్గాల చెందిన వారు తోడ్పాటు అందివ్వాలని కోరడం జరిగిగింది. కార్యక్రమంలో జనసేనపార్టీ సీనియర్ నాయకులు లుకాలపు రంజిత్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి వరలక్ష్మీ,మండల అధ్యక్షులు చిరంజీవి,తంగి కృష్ణ, కొమ్ము అరుణ్ బడా ప్రసాద్ తుంట రాజు కొమ్ము హర్ష,నాయకులు దండసి,చంద్ర శేఖర్ శ్రీరామ మూర్తి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ ఆలయంలో అమావాస్య వేడుకలు

### ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం



**ఉప్పల్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** ఉప్పల్ నల్లపోచమ్మ ఆలయంలో పొలాల అమావాస్య వేడుకలు సోమవారం వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొలాల అమావాస్య సందర్భంగా ఉప్పల్ నల్లపోచమ్మ సంఘం ఆధ్వర్యంలో ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమానికి ఆర్యవైశ్య బంధువులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బిక్కుమల్ల సుధాకర్ గుప్త, ప్రధాన కార్యదర్శి నూకల ప్రభాకర్ గుప్త, సంఘం సభ్యులు దిక్కుమల్ల రమేష్ గుప్తా, బిక్కుమల్ల అంజయ్య గుప్త, బిక్కుమల్ల రవి గుప్తా, రేణిగుంట్ల కిరణ్ కుమార్ గుప్త, బిక్కుమల్ల సంతోష్ గుప్తా, బిక్కు మల్ల దయాకర్ గుప్తా బెజవాడ చంద్ర ప్రకాష్ గుప్త పెద్ది రమేష్ గుప్తా మనసాని హరిప్రసాద్ గుప్తా, కాసం సంతోష్ గుప్తా, గౌరీశెట్టి శ్రీనివాస్ గుప్త, తేనుకుంట్ల ప్రవీణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నల్ల పోచమ్మ ఆర్యవైశ్యుల పూజలు



**ఉప్పల్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొలాల అమావాస్య కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల్‌లోని నల్ల పోచమ్మ దేవాలయం వద్ద జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. సంఘం ప్రతినిధులతో కలిసి ఆయన పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బిక్కుమల్ల సుధాకర్ బిక్కుమల్ల అంజయ్య గుప్తా బిక్కుమల్ల దయాకర్ పాలడుగు లక్ష్మణ్ విశ్వనాథం, కాసం చంద్రాయ్య పాలడుగు సంపత్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో కొలువైన దేవుడు

## శ్రీకాళహస్తిలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తిలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి ఘనంగా జరిపారు. వైయస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో పుష్పమాల వేసి ఘన నివాళు లర్పించారు. వైయస్సార్ ప్రజల గుండెల్లో కొలువైన దేవుడు అని మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, అంజూరు శ్రీనివాసులు అన్నారు. జైల్లో పెడతామన్న బెదిరింపులకు బెదిరేది లేదని, ప్రజల కోసం ఎప్పుడూ ప్రజాసేవలో ఉంటామని మధుసూదన్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తిలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైఎస్ 15 వ వర్ధంతి కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి దేవస్థానం చైర్మన్ అంజూరు శ్రీనివాసులు తో కలిసి వైఎస్ఆర్ విగ్రహానికి పుష్ప మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రారంభించి పంపిణీ చేశారు. దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు మాట్లాడుతూ వైయస్సార్ సేవలు చిరస్మరణీయమని పేదల గుండెల్లో కొలువైన దేవుడు అని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ 15 ఏళ్లు గడిచి పోయిన నేటికీ ప్రతి కుటుంబంలో పెద్ద బిడ్డను కోల్పోయామన్న బాధ వ్యక్తం అవుతుందంటే వైయస్సార్ తో ఉన్న అనుబంధం అలాంటిదని, అలాంటి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు. శ్రీకాళహస్తిలో ప్రస్తుత పాలకులు ఇల్లు కొట్టేస్తూ అరాచకాలు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. జైల్లో పెడతామని బెదిరింపులు చేస్తున్నారని ప్రజలు కోసం జైలు కెల్లడానికి సిద్ధమే కానీ బెదిరింపులకు బెదిరేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఉన్నం వాసుదేవ నాయుడు బర్రె హేమ భూషణ్ రెడ్డి, కృష్ణారెడ్డి, పగడాల రాజు, మైనార్టీ నాయకులు పటాన్ ఫరీద్, మున్నా రాయల్, మొగరాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ అధికారుల అవినీతికి నిరసనగా ధర్నా



**బైరెడ్డిపల్లి, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** బైరెడ్డిపల్లి మండలం రెవిన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా సోమవారం జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు మణి అధ్యక్షతన బాధ్యతలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు డి.వి. మునిరత్నం, పార్ధసారథి మాట్లాడుతూ బైరెడ్డిపల్లి మండలం కమ్మనపల్లి గ్రామం వద్ద సర్వే నెంబర్ 333/4 లో 0.53 సెంట్లు భూమి దళితుడైన తిరువల్లప్పకు గతంలో ప్రభుత్వం వారు పట్టా మంజూరు చేశారని తెలిపారు. అప్పటినుండి బాధితుడు అక్కడే ఇల్లు నిర్మించుకుని వ్యవసాయం చేసుకుంటూ జీవించేవాడని తెలిపారు.తిరువలప్పకు ముగ్గురు కుమారులు,వారు జూనోపాదుల కోసం అదే మండలంలో అమ్మమ్మ ఊరు గౌని తిమ్మేపల్లికి వలస వెళ్లిపోయారు.అక్కడే నివాసం ఉంటున్న తిరువలప్ప, భార్య లక్ష్మమ్మ వృద్ధులు కావడంతో అక్కడే మరణించారు. తల్లితండ్రులు చనిపోవడంతో కుమారులు ముగ్గురు సదరు భూమిని సాగు చేసుకునేవారు. వీరికి తెలియకుండా కమ్మనపల్లి గ్రామానికి చెందిన అగ్రకులస్తులు జగన్నాథ్ రెడ్డి, రెవెన్యూ అధికారులు అండ దండలతో దళితుల భూమిని ఆన్ లైన్ లో నమోదు చేసుకున్నాడని ఆరోపించారు. ఈ విషయంపై తిరువలప్ప కుమారుడు రామయ్య ఆర్డిఓ కోర్టులో అఫీల్ వేయగా అక్కడ రామయ్యకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. సరస్వతి, అన్నపూర్ణ సాంబశివ,వినోద్ కుమార్ మాట్లాడుతూ తీర్పు వచ్చి మూడు సంవత్సరాలు పొడుస్తున్న రెవిన్యూ అధికారులు ఆ విషయాన్ని బాధితులకు చెప్పకుండా మోసం చేశారని విమర్శించారు. అనంతరం తహసిల్దార్ కు మెమొరాండం సమర్పించారు. తహసిల్దార్ సానుకూలంగా స్పందిస్తూ రికార్డులను పరిశీలించిన అనంతరం, పై అధికారుల ఆదేశాల మేరకు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 60 మంది సభ్యులు పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో చెరగని ముద్ర వైయస్సార్




## ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి

**పెబ్బేరు, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు చిరస్మరణీయమని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. పెబ్బేరు పట్టణంలోని సోమవారం సుభాస్ చంద్రబోస్ చౌరస్తాలో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. విద్య, వైద్య రంగాలలో వైఎస్సార్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారన్నారు.వైఎస్సార్ ఓ ప్రభంజనం అన్నారు. రాజశేఖర్ రెడ్డి నవ్వులో స్వచ్ఛత, పిలుపులో ఆత్మీయతలు వుంటాయని కొనియాడారు. మాట తప్పని, మడమ తిప్పని గుణంతో వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. అయితే ఆ జ్ఞాపకాలు నేటికీ ప్రజల హృదయాల్లో చెరిగిపోలేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్,ఎస్సీ సెల్ నాయకులు గంధం రంజిత్ కుమార్, మాజీ సర్పంచులు సురేందర్ గౌడ్,రవీందర్ నాయుడు, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, కౌన్సిలర్ ఎల్లస్వామి, నాయకులు యుగంధర్ రెడ్డి,దయాకర్ రెడ్డి, రామిరెడ్డి, సర్వేశ్, సత్యనారాయణ, శివాసాయి, నరసింహనాయుడు, ధారపోగు వెంకటేష్, బెర్కి లక్ష్మణ్, పిట్ట నాగేంద్రం, మాజీ డైరెక్టర్ రాములు,వడ్డే అంజి, మల్లేష్ యాదవ్, తిరుపతయ్య సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోదండరాం పౌర సన్మానానికి భారీ ర్యాలీ

## ట్యాంక్ బండ్ నుండి త్యాగరాయ గాన సభ వరకు ర్యాలీ నిర్వహించేందుకు సన్నహాలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** శాసనమండలి సభ్యుడిగా నియమితులైన తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఆత్మీయ సన్మాన సభకు ఆయన అనుచరులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీకి సలహాలు చేస్తున్నారు. ఈనెల 4వ తేదీన ట్యాంక్ బండ్ కట్టమైసమ్మ టెంపుల్ నుంచి అశోక్ నగర్ గాంధీనగర్ ఆర్టీసీ క్రాస్ రోడ్ చిక్కడపల్లి మీదుగా త్యాగరాయ గాన సభ వరకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు చిహ్నమైన బోనాలు బతుకమ్మ పోతురాజు కార్యక్రమాలతో ర్యాలీని చేపట్టనున్నారు. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య మాట్లాడుతూ ఆత్మీయ సన్మాన సభకు తెలంగాణ వాదులు తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ జన సమితి నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జన సమితి గ్రేటర్ హైదరాబాద్ నాయకులు బట్టల రామచందర్ ,ఎస్ యశ్వంత్ కుమార్ ,జైపాల్ రెడ్డి, సురేష్ కుమార్, లక్ష్మణ్, మెరుగు శ్రీనివాస్ యాదవ్, అజయ్ గౌడ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం 127 డివిజన్ రంగ రెడ్డి నగర్ లోని ఇందిరానగర్ కి చెందిన నాగరాజు గత కొన్నిరోజులుగా తలకు గాయం అయి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి-ఎల్వోసీ ని మంజూరు చేయించారు. రెండు లక్షలు యాభై వేల రూపాయలు) ఎల్ఓసీ పత్రాలను నాగరాజు కుటుంబ సభ్యులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో 127 డివిజన్ అధ్యక్షులు శివ కుమార్, 130 డివిజన్ ఎస్ శ్రీధర్ రెడ్డి, హరికిరణ్, భాస్కర్ రెడ్డి, కరణ్, మధుసూదన్ రెడ్డి, వెంకటేష్, సోమయ్య, జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవాడల సమస్యలను పరిష్కరించాలి

### ఉప్పల్ పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తాను: టిజిఐఐసి చైర్మన్



**ఉప్పల్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మలా రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గానికి చెందిన ఇండస్ట్రియల్ ఏరియాలో నెలకొన్న సమస్యల గురించి చర్చించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన నిర్మల రెడ్డి తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే ఉప్పల్, చర్లపల్లి, నాచారం మల్లాపూర్, కుషాయిగూడ ఇండస్ట్రియల్ ఏరియాలో త్వరలోనే పర్యటిస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాంకాళి దేవాలయంలో అన్న ప్రసాదం



**ఉప్పల్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** ఉప్పల్ లోని శ్రీ శివశంకర మహాంకాళి దేవాలయంలో శ్రావణ మాస అమావాస్య సందర్భంగా శ్రీ మహాంకాళి దేవి ప్రత్యేక అలంకరణ మరియు అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,రాజు గోపాల్ చారి,పల్లెర్ల గోపి,చోల్లేటి బ్రహ్మ చారి,శ్రీనివాస్,శ్రీధర్,గౌతమ్ శామీర్ పేట హనుమంతు రెడ్డి, మందుముల అంజిరెడ్డి, గుజ్జల నర్సింహ రెడ్డి,మమిడ్ల బాల్ రాజు, సురేష్,నర్సింహ చారి,మహేష్ చారి, ప్రకాశ్, గడ్డం పాపి రెడ్డి, అనిల్ రెడ్డి,రాం ప్రకాష్ రాజు,తురయి దాస్ మహేష్ రమేష్ చారి గుముడెల్లి క్రిష్ణ,సంతొష్,సాయి,నర్సింగ్ రావు, మల్లేశ్, సత్తి రెడ్డి, పాపయ్య గౌడ్,శివ కుమార్,ముదిగొండ రావి, అంజిరెడ్డి, కృష్ణ,చారి,శ్రీనివాస్ రావు, బాల్ రాజు, కృష్ణ, మొహన్, క్రిష్ణ రెడ్డి, పసుపు నెటి రమేష్,పవన్ కుమార్, వెంకటేశ్, భవాని శంకర్ సాయిరాం,సంతోష్,తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షాలతో నష్టపోయిన బాధితులను ఆదుకుంటాం

### ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి





**షాద్ నగర్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి వెలిజర్ల గ్రామానికి చెందిన చింతకొండ పల్లి సత్తయ్య ఇల్లు పాక్షికంగా కూలింది. దీంతో స్థానిక ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి స్థానిక మాజీ ఎంపీటీసీ వద్యాల నరసింహారెడ్డి స్థానిక నేతలు కలిసి ఇల్లు కూలిన ప్రాంతాన్ని పరిశీలించి బాధితునికి నిత్యవసర సరుకులతో పాటు 10 వేల నగదును అందజేశారు. ప్రభుత్వం బాధితులకు సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ డిప్యూటీ రాజు, జాంగారి రవి, కావలి నర్సింలు, బాల నరసింహ జాంగారి జంగయ్య కొందుటి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో వైఎస్ కు ఘన నివాళులు



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరి సర్కిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. ఆనంద్ బాగ్ లోని మైనంపల్లి హనుమంత రావు క్యాంప్ కార్యాలయంలో వై ఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, వినోద యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, రాందాస్ సంతోష్, ఎండి ఫరీద్, ఎండి ఫారుక్, పిట్టల నాగరాజు, రామచందర్, బాలరాజు యాదవ్, కన్నా, ఇస్తారి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహంలోనూ, సాయంలోనూ అరుదైన వ్యక్తిత్వం

## షాద్ నగర్ లో ఘనంగా వైఎస్ ఆర్ వర్ధంతి

**షాద్ నగర్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** ప్రజా సంక్షేమం కోసం అనుక్షణం పరితపించిన నాయకుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, పేదవాడి ముఖంపై చిరునవ్వు వెలిగించడానికి నిరంతరం శ్రమించిన కార్మికుడాయననీ జనం గుండెల్లో గూడు కట్టుకొని నిత్యం ప్రజా పూజలు అందుకుంటున్న మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలు కొనియాడారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం పట్టణ చౌరస్తాలో వైఎస్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె. చెన్నయ్య, వైయస్ రాజశేఖర్ రెడ్డి వీరాభిమాని మహమ్మద్ ఇబ్రహీం సంయుక్త ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో పార్టీ శ్రేణులు ఘనంగా వర్ధంతి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ జల యజ్ఞంతో రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చాడని, సర్కారీ పాలనలోనే కాదు. స్నేహంలోనూ, సాయంలో నూ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిది ఓ అరుదైన వ్యక్తిత్వం అని కొనియాడారు. మనుషుల గుండెల్లో చిరకాలం చెరిగిపోని సంతకం ఆయన పేరని, జనహృదయ విజేత వైఎస్ 2009లో అకాల మరణం రాష్ట్రాన్నే కాదు దేశాన్ని కుదిపి వేసిందని గుర్తు చేసుకున్నారు. ఆరోగ్యశ్రీ, 108, ఉచిత కరెంటు, ఉచిత బియ్యం లాంటి ఎన్నో సేవా పథకాలను ప్రజల ముందుకు తెచ్చి అపర భగీరథుడుగా ప్రజల గుండెల్లో సుస్థస్థానాన్ని సంపాదించుకున్నారని



కొనియాడారు. ఆయన చూపిన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ నడుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, యాదయ్య యాదవ్, బాలరాజ్ గౌడ్, తిరుపతి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య, శ్రీకాంత్ రెడ్డి, అగనూరు బస్వం, కుమార్ స్వామి, డంగు శ్రీనివాస్ యాదవ్, హరినాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి, అందే మోహన్, సింగారం సుదర్శన్, ఇబ్రాహీం, లింగారెడ్డిగూడెం అశోక్, సీతారాం, ముబారక్ అలీ ఖాన్, సయ్యద్ ఖదీర్, గంగమోని సత్తయ్య, నడికుడ యాదగిరి యాదవ్, చంద్రశేఖర్ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మాన్ నగర్ లో పర్యటించిన ఎమ్మెల్యే సబిత



**పహాడీషరీఫ్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** భారీ వర్షాలు ఉన్నందున ప్రజల అప్రమత్తంగా ఉండాలని, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల సందర్భంగా మున్సిపాలిటీ, మీ పరిధి ఉస్మాన్ నగర్ లో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షపు నీరు ఇండ్లలోకి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇళ్లలోకి నీరు వచ్చినవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన శిబిరాలకు తరలి వెళ్లాలని కోరారు. కార్యక్రమంలో జల్పల్లి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా సాది, కమిషనర్ వాణి రెడ్డి, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమీద్, కైసర్ బామ్ మన్నన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి దాతలు సహకరించాలి

### మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్



**మేడ్చల్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** దాతలు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు అయినప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుందని, దాతలకు సమాజంలో గుర్తింపు వస్తుందని గౌడవల్లి గ్రామ మాజీ సర్పంచ్ జి సురేందర్ ముదిరాజ్ అన్నారు. సోమవారం మేడ్చల్ మండలంలోని గౌడవల్లి గ్రామంలోని మోడల్ అంగన్వాడిలో చిన్నారులకు ఆట వస్తువులు మేడ్చల్ రిటైర్డ్ ఎస్బిఐ మేనేజర్ సురేష్ కుమార్ సుమారు 20 వేల రూపాయలతో చిన్నారులు ఆడుకునే వస్తువులు అందించారు. గ్రామ మాజీ సర్పంచ్ జి.సురేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ చిన్నారులకు చిన్నప్పటి నుండే క్రీడలలో నేర్పించి నట్టయితే పెద్దయిన తర్వాత వారు మంచి స్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా రాటు తేలుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్ వినోద్ గౌడ్ నాయకులు ఎల్.రాజు గౌడ్ ఆరోగ్యం తదితరులు పాల్గొన్నారు.

## గౌడవెల్లిలో వైఎస్ వర్ధంతి వేడుకలు



**మేడ్చల్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండలం గౌడవెల్లి గ్రామంలో దివంగత ముఖ్య మంత్రి స్వర్గీయ డాక్టర్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కోఆర్డినేటర్ గ్రామ మాజీ సర్పంచ్ జి.సురేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జి.సురేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి డాక్టర్ వైయస్ఆర్ అని ఆ మహా నాయకుడు లేని లోటు ఎవరూ పూడ్చలేరని ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ వైఎస్ఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్ వినోద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్ రాజు గౌడ్, అప్పల శ్రీశైలం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కాలువ పరిసర బస్తీలను సందర్శించిన అమృత



**నల్లకుంట, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు హుస్సేన్ సాగర్ నిండుకుండల మారింది. దీంతో అధికారులు హుస్సేన్ సాగర్ గేట్లను తెరిచి నీటిని కిందికి వెళ్లారు. ఈ మేరకు సమాచారం అందుకున్న నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ వై.అమృత, అధికారులతో కలిసి సోమవారం ఉదయం హుస్సేన్ సాగర్ వరద నీటి కాలువను అనుకొని ఉన్న రత్నానగర్ బస్తీని సందర్శించి పరిస్థితిని ఈ సందర్భంలో కార్పొరేటర్ లోతట్టు ప్రాంతంలో ఉన్న ఇండ్లను, మ్యాన్ హోళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కిషోర్ కుమార్, పాతకోట మహేష్, రోడ్ ప్యాచ్ వర్క్ సూపర్వైజర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.


## బాధితునికి మొబైల్ అప్పగించిన ఎస్ఐ




**ధర్మపురి, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ఎండపల్లి మండలం రాజారాం పల్లి గ్రామానికి చెందిన ఉప్పులేటి శ్రీకాంత్ తన మొబైల్ పోయినది. అని ధర్మారం మండల పోలీస్ స్టేషన్ సిఈఐఆర్ పోర్టల్ లో దరఖాస్తు చేశారు. వెంటనే పోలీసులు సాంకేతికత ఉపయోగించి పోగొట్టుకున్న మొబైల్ ను పట్టుకొని బాధితుడు శ్రీకాంత్ కు ఎస్సై శీలం లక్ష్మణ్ అప్పగించారు.

## కాంగ్రెస్ నేతకు ఎమ్మెల్యే కాలేరు నివాళులు

**నల్లకుంట, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** నల్లకుంట డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎం. నరసింహ మృతి చెందారు. గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందారు. తమిళ్ నాడు రాష్ట్రానికి చెందిన నరసింహ తండ్రి గత కొన్నేళ్ల క్రితం జీవనోపాధి కోసం హైదరాబాద్ కు వచ్చి సెటిల్ అయ్యారు. నరసింహ రియల్ ఎస్టేట్ వ్యాపారం తో పాటు రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ముందు మాజీ మంత్రి కృష్ణ యాదవ్ తో పాటు టిడిపిలో పనిచేసిన నరసింహ అనంతరం



బిఆర్ఎస్ పనిచేశారు. లోక్ సభ ఎన్నికలకు నరసింహ కాంగ్రెస్ పార్టీలో చేరి క్రియాశీల కార్యకర్తగా పనిచేస్తున్నారు. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న అంబర్ పేట శాసనసభ్యుడు కాలేరు వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నేత గరిగంటి రమేష్, సిహెచ్ భగవాన్, రవి, నాగరాజు గౌడ్, టిఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్ యాదవ్, రియల్ ఎస్టేట్ మూర్తి, శంకర్ తదితరులు తిలక్ నగర్ సంజీవయ్య నగర్ లోని నరసింహ ఇంటికి వచ్చి ఆయన పార్థివదేహానికి నివాళు లర్పించారు. అంబర్ పేట(హ్రాస్పెంట) హిందూ స్మశాన వాటికలో నరసింహ అంత్యక్రియలు జరిగాయి.

## సంక్షేమ పథకాల ప్రదాత డా.వైఎస్సార్

### బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత

**బాలాపూర్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** సంక్షేమ పథకాల ప్రదాత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు సుపరిపాలన అందించిన మహనీయుడు స్వర్గీయ డా వైయస్ రాజశేఖర్ రెడ్డి అని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మహేశ్వరం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ డా వైఎస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా అల్మాస్ గూడలో వైఎస్సార్ పార్కులో జరిగిన కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు ఆరోగ్యశ్రీ, 108, పావలా వడ్డీ వంటి ప్రజామోదయోగ్యమన పథకాలతో ఆయన చిరస్మరణీయుడు అయ్యారని అన్నారు. ఆయన పాలనను ప్రజలు ఇప్పటికే గుర్తుచేసుకుంటారని అన్నారు.



ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి, రాల్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బోయపల్లీ గోవర్ధన్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, ఆదుల్ల ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ పై దాడి చేసిన ఫ్లోర్ మిల్ యజమాని



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** తన వృత్తిలో భాగంగా ఫీల్డ్ విజిట్ కు వెళ్లి చెరువు ఫోటోలు తీసుకుంటున్న జర్నలిస్టు భూమేష్ పై, హఫీజ్ పేట్ ఈర్ల చెరువులోని సీతారామాంజనేయ ఫ్లోర్ మిల్ యజమాని సునీల్, అశోక్ అతని అనుచరులు, ఫ్లోర్ మిల్ సిబ్బంది దాడికి తెగబడ్డారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చెరువులోకి ఎంత మేర నీరు చేరింది తెలుసుకునేందుకు గాను క్షేత్రస్థాయిలో వెళ్లి ఈర్ల చెరువు ఫోటోలు తీసుకుంటున్న జర్నలిస్ట్ భూమేష్ పై సీతారామాంజనేయ ఫ్లోర్ మిల్ యజమాని సునీల్, అతని డ్రైవర్ అశోక్ తో పాటు ఇతర సిబ్బంది భూమేష్ ను అడ్డుకుని ఫోటోలు ఎందుకు తీస్తున్నారు అంటూ దాడికి తెగబడ్డారు. ఈర్ల చెరువు ఫోటోస్ తీసుకుంటున్న అతన్ని అడ్డుకుని దాడి చేశారు. దీంతో భూమేష్ చేతికి గాయాలు అయ్యాయి. ఈ క్రమంలో ఫోన్ లాకున్న ఫ్లోర్ మిల్ యజమాని సునీల్, అశోక్ లు అందులో ఉన్న ఫోటోస్, వీడియోస్ డిలీట్ చేశారు. ఏ మీడియా అయితే ఏంటని, హైడ్రా ఏం చేస్తుంది అంటూ ర్యాష్ గా మాట్లాడుతూదాడికితెగబడ్డారు. ఈ ఘటనకు సంబంధించి శేరిలింగంపల్లి టీయూడబ్ల్యూజే అధ్యక్షులు కొండ విజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు ప్రణయ్, కోశాధికారి వరుణ్, జాయింట్ సెక్రటరీ సాద నరేష్, సీపీఎం నాయకులు కొంగరి కృష్ణ, సీపీఐ నాయకులు పానుగంటి పర్వతాలు, రామకృష్ణ, చందూ యాదవ్, బీఆర్ఎస్ నాయకుడు ప్రశాంత్, జర్నలిస్టులు ప్రవీణ్, షఫీ, విజయ్, శశీ, గోవర్ధన్ రెడ్డి, నర్సింహ్మా, రాజేష్, జయరాం, తదితరులు పోలీసు స్టేషన్ కు వచ్చి బాధితుడు భూమేష్ తో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## వైయస్ జగన్ కు అభినందనలు తెలిపిన యాదవ సంఘం

**రామంతపూర్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** వైయస్సార్ సిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ బీసీ సెల్ అధ్యక్షులుగా ఎమ్మెల్సీ రాజగొల్ల రమేష్ యాదవ్ ను నియమించడం పట్ల మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా తెలంగాణ యాదవ సంక్షేమ సంఘం జిల్లా యూత్ కన్వీనర్ చందు వరుణ్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. యాదవులకు సముచిత స్థానం కల్పించిన జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనిని



పేర్కొన్నారు. అదేవిధంగా రాబోయే కాలంలో యాదవులకు అన్ని పోస్టులలో సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం బీసీలకు, యాదవులకు స్థానం కల్పిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం కూడా యాదవులకు ప్రాధాన్యత నివ్వాలని చందు వరుణ్ యాదవ్ ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

## యూనివర్సల్ కరాటేలో మేడ్చల్ విద్యార్థుల ప్రతిభ

**మేడ్చల్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో మేడ్చల్ పట్టణానికి చెందిన యూనివర్సల్ 369 కరాటే అకాడమీ విద్యార్థిని విద్యార్థులు 36 మంది పాల్గొనడం జరిగింది. ఈ పోటీల్లో అండర్ 12 ఇయర్స్ కొమితే కేటగిరి విభాగంలో గోవింద్ గుప్తా గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించడం జరిగిందని,అండర్ 14 ఇయర్స్ కుమ్మితే క్యాటగిరి విభాగంలో గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించడం జరిగిందని వీరిద్దరిని నవంబర్లో జరగబోయే సౌత్ ఏసియన్ ఛాంపియన్ షిప్ కి సెలక్షన్ చేసి పంపించడం జరుగుతుందని కరాటే మాస్టర్ గడ్డం సాయికుమార్ తెలిపారు. వీరిద్దరిని కరాటే మాస్టర్ గడ్డం సాయి కుమార్, అమర్ సింగ్, లక్ష్మీ సామ్రాజ్యం, రవి మాస్టర్, టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ దేవ్ గౌడ్ వీరిద్దరిని ఘనంగా సన్మానించడం జరిగింది. వీరిద్దరితో పాటు మరో 34 మంది విద్యార్థిని విద్యార్థులకు 18



గోల్డ్ మెడల్ 10 సిల్వర్ మెడల్స్ ఆరు బ్రాంచ్ మెడల్స్ సాధించడం జరిగిందని మాస్టర్ సాయి కుమార్ తెలిపారు.

## ఇంటింటికీ తిరిగి.. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**పెబ్బేరు, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య ఆద్వర్యంలో ఎస్సి సెల్ ప్రదాన కార్యదర్శి బెరికి లక్ష్మణ్,కటికల బీసన్న,పిట్ట నాగేంద్రం ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులు చెక్కులను అందుకున్నారు. నిధులు మంజూరు చేయించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. చెక్కులను లబ్ధిదారులకు ఇంటివద్ద అందజేయడంపై వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరేలా కృషి చేస్తామని,ఆపదలో ఉన్న అభాగ్యులకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. నిరుపేద కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆపద్బాంధవుడయ్యారని పేర్కొన్నారు. ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం బాధిత కుటుంబాలకు సీఎం అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాజు గౌడ్, రామాంజనేయులు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అలుగు పోస్తున్న పడాలపల్లి ఊర చెరువు




**తూప్రాన్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పడాలపల్లి ఊర చెరువు భారీ వర్షాలకు అలుగు పోస్తుంది. ఈ సందర్భంగా 11వ. వార్డు కౌన్సిలర్ బొంది అరుణ గౌడ్ లు చెరువు కట్టక్రింది ముత్యాలమ్మ గుడి వద్ద పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అలుగు పోస్తున్న మత్తడి వద్ద గుమ్మడి కాయ, కొబ్బరి కాయలను కొట్టి గంగా దేవికి పూలు సమర్పించారు. గ్రామాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ ప్రెసిడెంట్ లంబ రాజు యాదవ్, కానుకుంట సుదర్శన్, పిలుట్ల రాజు యాదవ్, బొంది మహేష్ గౌడ్, యూత్ ప్రెసిడెంట్ రవి, రాజు యాదవ్, వంశీ యాదవ్, నరేష్ యాదవ్, చింటూ యాదవ్ లు పాల్గొన్నారు.

## పడాలపల్లిలో ఐదు పెంకుటిల్లు ధ్వంసం



**తూప్రాన్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** ఎడతెరిపి కురుస్తున్న భారీ వర్షాలకు పడాలపల్లిలో ఐదు పెంకుటిల్లు ధ్వంసం. మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధి పడాలపల్లిలో గత నాలుగు రోజుల నుండి ఎడతెరిపి కురుస్తున్న భారీ వర్షాలకు గాను వార్డులోని పురాతన పెంకుటిల్ల బాధితులు లంబ సత్యనారాయణ, బత్తుల మంజుల, నంది కృష్ణ నంది రాములు, మట్టేలా ప్రకాష్ ల ఇల్లు ధ్వంసం కాగా సంబంధిత కౌన్సిలర్ బొంది అరుణ గౌడ్ లు కూలిన ఇండ్ల వద్దకు వెళ్లి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారీ వర్షాలకు నష్టం వాటిల్లిన కుటుంబాలను అధికారులు దృష్టి కేంద్రీకరించి నష్ట పరిహారం అందించాలని 11వ వార్డును అధికారులు సందర్శించి పూర్తి వివరాలు సేకరించి నష్ట పరిహారం ఇప్పించాలని ఈసందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బొంది మహేష్ గౌడ్, లంబరాజు యాదవ్, కానుకుంట సుదర్శన్, రవి వంశీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ గౌడ్ కు ఘన నివాళులు




**మల్కాజిగిరి, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీడీ శ్రీనివాస్ గౌడ్ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మూ అనంతరం మల్కాజిగిరి గాంధీ పార్క్ లో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరంజీత్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది. కార్యక్రమంలో మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్, మహిళ యూత్, విద్యార్థి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సొంత నిధులతో అంబర్ పేట నియోజకవర్గంలోని వివిధ దేవాలయాల్లో పనిచేస్తున్న 14 మంది పురోహితులకు, ఒకొక్కరికీ ఐదు వేల చొప్పున ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆర్థిక సహాయం అందజేశారు. గోల్నాక క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రతి నెల మాదిరిగానే ఈనెల ఎమ్మెల్యే పురోహితులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణులు ఎమ్మెల్యే కి వేదాశీర్వచనం చేశారు.

*-గోల్నాక, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):*


## సోమేశ్వర ఆలయంలో అన్నదానం



**పాలకుర్తి, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండల కేంద్రంలోని స్వయంభువు శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయ ప్రాంగణంలో శ్రావణమాసం చివరి సోమవారం పొలాల అమావాస్య సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, నిర్వాహకులు, అన్నదాన దాతలు గొల్లపెల్లి సోమశేఖర్, గొల్లపెల్లి రాజ శేఖర్, రేపాల సారంగం దంపతులతో కలిసి ఆలయ పర్యవేక్షకులు కొత్తపెల్లి.వెంకటయ్య ప్రారంభించారు, అనంతరం వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, శివ కేశవులు కొలువై వున్న మహిమాన్విత మహా క్షేత్రము నందు చివరి సోమవారం కావడం తో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం శుభప్రదమని అన్నారు, ఇలాంటి కార్యక్రమాలు దేవాలయాలలో తరచూ నిర్వహించాలని భక్తులను కోరారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. అన్నదానం కార్యక్రమంలో సుమారు 800 మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రేపాల అశోక్, జంపాల అంజయ్య, ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను ఓదార్చిన డికే అరుణ

### నష్ట పరిహారం వెంటనే అందించాలని డిమాండ్



**నారాయణపేట, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం ఎక్కమేడులో ఎంపీ డీకే అరుణ పర్యటించారు. రెండ్రోజుల క్రితం భారీ వర్షాలకు మట్టి మిద్దె కూలి మృతి చెందిన హన్మమ్మ కుటుంబాన్ని పరామర్శించిన. ఎంపీ డీకే అరుణ. ప్రమాదం జరిగిన ఇంటిలోకి వెల్లి వివరాలు అడిగి తెలుసుకున్న డీకే అరుణ, బాధిత కుటుంబం సభ్యులతో మాట్లాడి అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చిన అరుణ. బాధితులకు ఒక్కొక్కరోకి 4 లక్షల చొప్పున కేంద్రం తరపున డిజస్టర్ మేనేజ్మెంట్ అందించే ఎక్స్ గ్రేసియా త్వరగా అందేలా అధికారులతో మాట్లాడిన. అరుణ-నారాయణపేట కలెక్టర్, కొత్తపల్లి ఎమ్మార్వో తో ఫోన్ లో మాట్లాడిన ఎంపి బాధితులకు త్వరగా పరిహారంతో పాటు నిత్యావసరం సరుకులు అందించాలని కోరారు.

## ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ



**నారాయణ పేట, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి మొత్తం ఆరు ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్ట ప్రకారం పరిశీలించ వలసిందిగా సీఐ,ఎస్ఐ లకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదు దారులకు సూచించారు. భూములకు సంబంధించి గొడవలు పెట్టుకోరాదని అందరూ సామరస్యంగా మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కోరారు. అధికారులు బాధితులు తీసుకొచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్ లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు.



నారాయణపేట జిల్లా మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహబూబ్ నగర్ నుండి చిత్తనూర్ వెళ్తున్న కారులో అక్రమంగా ప్రభుత్వ నిషేధిత అంబర్ జార్థ, గుట్కా ప్యాకెట్లను తీసుకెళ్తుండగా పెద్ద చింతకుంట గ్రామ శివారులో పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్, మరికల్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఏల్లూరు నూతన్ అనే వ్యక్తి నుండి 98,505 రూపాయల విలువ గల గుడ్ గుట్కాను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని మరికల్ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై మురళి తెలిపారు.

*-నారాయణ పేట, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):*

# రెసిడెన్షియల్ పాఠశాలలపై నమ్మకాన్ని పెంచాలి

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** విద్యార్థులకు ఇంటి దగ్గరి కంటే రెసిడెన్షియల్ పాఠశాలలోనే రక్షణ ఎక్కువగా ఉంటుందనే నమ్మకం తగ్గకుండా ఉండేలా చూసుకోవాలని రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపల్స్ ను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ విసి హాల్ లో రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ పై నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రెసిడెన్షియల్ పాఠశాలలో చిన్న చిన్న మరమ్మత్తులు, ఎలక్ట్రికల్ సమస్యలైన లైట్లు, ఫ్యాన్లు, త్రాగునీరు, శానిటేషన్, వాడుకునేందుకు వీలుగా టాయిలెట్లు, వాడుకునే నీరు, పైప్ లైన్ల మరమ్మత్తుల వంటి చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రిన్సిపల్స్ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రైవేటు భవనాలలో ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్వహిస్తున్న స్కూళ్లలో కనీస అవసరాలను తీర్చే విధంగా భవన యజమాలు మరమ్మత్తులను చేయించని పక్షంలో వారికి ఇచ్చే అద్దెలో మినహాయించి మరమ్మత్తులు చేయించాలని కలెక్టర్ ప్రిన్సిపల్స్ కు సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ స్కూల్స్ ను నడిపిస్తున్నదని, చిన్న చిన్న సమస్యలతో ఆ ప్రతిష్టను తగ్గించకూడదని కలెక్టరు ప్రిన్సిపల్స్ ను హెచ్చరించారు. అదేవిధంగా మొరం పోయడం, కాంపౌండ్ వాల్, అదనపు తరగతి గదులు, టాయిలెట్లు,రూఫ్ లీకేజీ వంటి మేజర్ సమస్యలకు గాను ప్రణాళికలు తయారు చేసి రీజినల్ కో ఆర్డినేటర్ కు పంపాలని, రీజినల్ కో ఆర్డినేటర్ పరిశీలించి నివేదికలు తమకు పంపాలని కలెక్టర్ వివరించారు. పిల్లలకు అందించే ఆహారం మెనూ ప్రకారం పరిశుభ్రంగా, రుచికరంగా ఉండేలా చూడాలని, సిద్ధంగా ఉన్న ఆహారాన్ని ముందుగా మెస్ కమిటీ వాళ్లు తిన్న తరువాత పిల్లలకు పెట్టాలని, ప్రతి స్కూల్లలో మెస్ కమిటీలను నిర్వహించాలని కలెక్టరు తెలిపారు. అదే విధంగా స్టోరురూములో నాణ్యత గల వంట సామాగ్రిని తీసుకోవాలని, ఆ సామాగ్రిని జాగ్రత్తగా తడి లేకుండా నిలువ చేయాలని కలెక్టరు సూచించారు.



విద్యార్థులకు జ్వరం గాని ఏదైనా అనారోగ్యం కలిగితే రెండురోజుల వరకు విడిగా ఉంచి వైద్యం చేయించాలని తగ్గని పక్షంలో దగ్గరగా ఉన్న పల్లెదవఖానా, పిహెచ్ సి సెంటర్లలో చూపించాలని తెలిపారు. ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలల్లో స్టాఫ్ నర్స్ తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, పల్లెదవఖానా, పిహెచ్ సి సెంటర్లలోని డాక్టర్ల ఫోన్ నెంబర్లు, అంబులెన్సు ఫోన్ నెంబరులు నర్సు దగ్గర ఉండేలా చూడాలన్నారు. అవసరమైన మందులను డిఎంహెచ్ఓ నుండి తీసుకోవాలని సూచించారు. బాలికల రెసిడెన్షియల్ స్కూల్స్ దగ్గర పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకోవాలని, అవసరమైతే గస్తీ కోసం అదనపు పోలీసులను కావాలని అడిగితే ఏర్పాటు చేస్తామని కలెక్టరు తెలిపారు. రెసిడెన్షియల్ ప్రిన్సిపల్స్ పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమశాఖ అధికారి కేషురాం, ఎస్సీ సంక్షేమశాఖ అధికారి వినోద్ కుమార్, మైనారిటీ సంక్షేమ శాఖాధికారి కె.వీణ, ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏకాంబరి రామలింగేశ్వర స్వామి జాతర



### భక్తులతో కిటకిటలాడిన దేవాలయ పరిసరాలు

**తాండూరు, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** ఏకాంబరి రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలకు భక్తులు వర్షంలోనే జాతర ఉత్సవంలో పాల్గొని రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. భక్తులతో ఏకాంబరి దేవాలయం కిటకిటలాడింది. బషీరాబాద్ మండల పరిధిలోని నీళపల్లి గ్రామ శివారులో వెలిసిన ఏకాంబరి రామలింగేశ్వర స్వామి రథోత్సవం, జాతర ఉత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం ను పురస్కరించుకుని నెల రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలతో దీక్షలు చేపట్టిన భక్తులు ఏకాంబరి రామలింగేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. ముందస్తుగా నీటి గుండంలో మునిగి స్నానం చేసుకున్నారు. వికారాబాద్ జిల్లా, మహబూబ్ నగర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా జిల్లా నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దైవదర్శనం చేసుకున్నారు. వర్షాలను సైతం లెక్కచేయకుండా భక్తులు తండోప తండాలుగా తరలివచ్చి ఏకాంబరి రామలింగేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. శాసనసభ్యులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు ఏకాంబరి రామలింగేశ్వర దేవాలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. సొసైటీ చైర్మన్ వెంకటరాంరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్ దైవ దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సుదర్శన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, వీరారెడ్డి, పీ.కే శ్రీనివాస్, ముకుంద్, తదితర కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను చూసుకున్నారు. పోలీసులు బందోబస్తు నిర్వహించి, భక్తుల దైవ దర్శనానికి సహకరించారు.

# డెంగ్యూ అనుమానం భయాన్ని వీడాలి

### సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి

### డాక్టర్.సాయి బాబా యాదవ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** వర్షాకాలం కొనసాగుతుంది. కావున దోమ కాటు వలన డెంగ్యూ మలేరియా ఫైలేరియా, చికెన్ గున్యా, మెదడు వాపు వ్యాధులు సంక్రమించడానికి అవకాశం ఉంటుంది. అయితే డెంగ్యూ వ్యాధి పైన ప్రజలు భయం వీడి వైద్య సిబ్బందికి సహకరించి డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని, తద్వారా ప్రాథమిక వైద్యంతోనే డెంగ్యూ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి బాబా యాదవ్ ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కింగ్ కోటి క్లస్టర్ పరిధిలోని బొగ్గులకుంట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని హనుమాన్ టెక్ డి కాలనీలో ఒక బాబుకు డెంగ్యూ వ్యాధి నిర్ధారణ అయిందని తెలిపారు. బాబుకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, బాబు ఆరోగ్యంగా ఉన్నాడని వెల్లడించారు. ఈ క్రమంలో సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి బాబా యాదవ్ ఆధ్వర్యంలో హనుమాన్ టెక్ డి కాలనీలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 90 మందికి వైద్య సేవలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. జ్వర లక్షణాలు ఉన్న 42 మంది రక్త నమూనాలను సేకరించి, తెలంగాణ హబ్ కు పంపించడం జరిగిందని, ఫలితాలు వచ్చిన వెంటనే, ఫలితాలను బట్టి వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. నీటి నిలువలు ఉండకుండా




చూసుకోవాలని, దోమ కాటుకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచించడం జరిగిందని వెల్లడించారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రత, ఆరోగ్య నియమావళి పాటించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు సంక్రమించినా కానీ భయపడవలసిన అవసరం లేదని, ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకొని వైద్య పరీక్షలు చేయించుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని వ్యాధులకు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుందని వివరించారు. ప్రజల ఆరోగ్యమే వైద్యశాఖ లక్ష్యమని వెల్లడించారు.

# మేడ్చల్ లో వైఎస్ వర్ధంతి వేడుకలు



**మేడ్చల్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి వేడుకలను మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ మాట తప్పని,మడమ తిప్పని,ఓటమెరుగని మహానేత డాక్టర్ వైయస్ఆర్ అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప మహానుభావుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, రైతులకు ఉచిత విద్యుత్, రైతులకు విద్యుత్ బకాయిలు మాఫీ, రైతులకు రుణాలు మాఫీ, రైతాంగానికి సరైన సమయంలో సబ్సిడీ పైన విత్తనాలు అందివ్వడం, మహిళలకు పావుల వడ్డీకి రుణాలు, వృద్ధులకు వితంతులకు అర్హులైన వారందరికీ ప్రతి నెల 200 వందల పింఛన్, వికలాంగులకు 500 వందల పింఛన్, అభయ హస్తం కింద 60 సంవత్సరాల మహిళలకు పింఛన్లు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్స్ మర్రి శ్రీనివాస్ రెడ్డి,కౌడే మహేష్ కురుమ, వీరమల్ల శ్రావణ్ కుమార్ గుప్తా, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి గోమారం బాల్ రెడ్డి,మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఎన్ ఎస్ యూఐ కార్యదర్శి లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరదా రెడ్డి,రామన్నగారి సంతోష్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, పాష, ప్రకాష్ రెడ్డి, నారాయణ గౌడ్,రంజిత్ రెడ్డి,మేడ్చల్ మండల, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థుల ఘర్షణ



**తూప్రాన్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద ఉన్న గురుకుల పాఠశాలలో అర్ధరాత్రి 12 గంటల సమయంలో 9వ తరగతి ముగ్గురు విద్యార్థులను విచక్షణా రహితంగా చితకబాదిన, 10వ తరగతి విద్యార్థులు. గుడ్డలు నోట్లో కుక్కి, బాట్లు రాడ్లతో విచక్షరహితంగా రౌడీయిజం చేస్తూ కొట్టిన10 మంది విద్యార్థులు. ఉదయం స్కూల్ ప్రిన్సిపాల్ తో గొడవకు దిగిన తల్లిదండ్రులు ఇదివరకే ఇలాంటి సంఘటన జరిగి రెండు నెలలు కాక ముందే మరో సంఘటన జరగడం విడ్డు రంగా ఉందని తల్లిదండ్రులు వాపోయిన వైనం పునరావృత్తం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు.

## పారిశ్రామిక ప్రమాదాలను అరికట్టాలి




**విశాఖపట్నం, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో పారిశ్రామిక ప్రమాదాలు విపరీతంగా పెరుగుతున్నాయని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ ప్రమాదాల అంచున కార్మికుల ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని పరిశ్రమలకు వెళ్లి పని చేస్తున్నారన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు అరికట్టడం ప్రభుత్వ బాధ్యతని తెలిపారు.

## వైయస్సార్ కు మేయర్ నివాళి



**విశాఖపట్నం, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి బాలాజీ నగర్ పార్టీ ఆఫీస్ రామకృష్ణాపురం నందు పైడిమాంబ గుడి తదితర ప్రాంతాల్లో వైయస్సార్సీపి నాయకులు అల్లంపల్లి రాంబాబుతో కలిసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరాభివృద్ధికి దివంగత నేత చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు.

## ముంపు గ్రామాలను పరిశీలించిన ఆర్డీఓ



**ధర్మపురి, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. సోమవారం ధర్మారం మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టు ముంపు గ్రామాలైన మేడారం,చామనపల్లి గ్రామాలలో తహసిల్దార్ అంబటి రజితతో కలసి పెద్దపెల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి బి.గంగయ్య పర్యటించారు. ఇందులో భాగంగా మేడారంలోని నంది పంపుహౌస్ కు వస్తున్న వరద నీరును పరిశీలించి, తెనుగు పల్లెలో పర్యటించారు. చామనపల్లిలోని ఎస్సీ కాలనీలోకి వరద నీరు వస్తుందన్న సమాచారం మేరకు అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి సంఘటనలు జరిగిన వెంటనే అధికారులకు తెలియజేయాలని కోరారు. వారి వెంట రెవెన్యూ ఇన్ స్పెక్టర్ 2 ఎన్.స్వరూప ఉన్నారు.

# రామడుగులో హై లెవెల్ బ్రిడ్జి ప్రారంభం

### ఐదేళ్ల నిరీక్షణకు తెరపడింది.

### ఎట్టకేలకు ఫలించిన ఎమ్మెల్యే కృషి

**రామడుగు, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో రామడుగు మండల కేంద్రంలోని నూతన హై లెవెల్ బ్రిడ్జిని సోమవారం గ్రామస్తులు, ప్రయాణికుల ఆనందోత్సవాల మధ్య ప్రారంభించారు. కొన్ని సంవత్సరాలుగా ప్రతి వర్షాకాలం పాత లోలేవెల్ బ్రిడ్జి పైనుండి వర్షం నీరు రావడంతో పాటు బ్రిడ్జి ధ్వంసం అవుతుండడంతో రామడుగు గ్రామస్తులతో పాటు నాలుగు మండలాల ప్రజలు, అధికారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అప్పటి చొప్పదండి ఎమ్మెల్యే బొడిగ శోభ ఆధ్వర్యంలో 2018 లో నూతన హై లెవెల్ బ్రిడ్జి మంజూరు కోసం ప్రతిపాదనలు పంపగా, ఏడు కోట్ల 90 లక్షల రూపాయలతో 20 ఫిబ్రవరి 2019న గత ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ నూతన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అప్పటినుండి నూతన హై లెవెల్ బ్రిడ్జి పనులు నత్త నడకన సాగడంతో పాటు ప్రతి వర్షాకాలం ప్రజల రాకపోకలు కొనసాగక ఇతర దూరాలను అనుసరించాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనికి తోడు నూతన హై లెవెల్ బ్రిడ్జి మంజూరై ఐదేళ్లు గడిచినా గత ప్రభుత్వంలో అధికారుల అలసత్వంతో బ్రిడ్జి రెండు వైపులా రైతులకు ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం చెల్లించకపోవడంతో వారు పూర్తయిన హై లెవెల్ బ్రిడ్జిపై నుండి తమ భూముల ద్వారా రాకపోకలకు అనుమతి సాగించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆదివారం పాత లో లెవెల్ బ్రిడ్జి పూర్తిగా కుంగిపోయి అత్యంత ప్రమాదకరంగా మారడంతో అధికారులు బ్రిడ్జి పై నుండి రాకపోకలను ఆపివేశారు. దీంతో ప్రయాణికులు మళ్లీ ఇతర మార్గాలను అనుసరిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను ఆదివారం రాత్రి పరిశీలించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం ఉదయం హై లెవెల్ బ్రిడ్జికి ఇరువైపులా భూములను కోల్పోతున్న రైతులను కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి సమక్షంలో పిలిపించుకొని భూ నష్టపరిహారాన్ని అతి త్వరలో ఇప్పించి న్యాయం చేకూరుస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఒప్పుకున్నారు. దీంతో వెంటనే



ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జోరు వర్షంలోనూ హై లెవెల్ బ్రిడ్జి వద్దకు చేరుకొని ఇరువైపులా రైతుల సమక్షంలోనే పనులు ప్రారంభించి వేగవంతం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ మంగళవారం సాయంత్రంలోగా నూతన హై లెవెల్ బ్రిడ్జి పనులను పూర్తి చేసి ప్రారంభిస్తామని, పాత లో లెవెల్ బ్రిడ్జి వల్ల గ్రామస్తులు పడుతున్న అవస్థలు గత కొన్నేళ్లుగా గమనించానని, ఈ బ్రిడ్జి వెంటనే ప్రారంభించాలని గత ప్రభుత్వంలో తాను ప్రతిపక్షంలో ఉండి ధర్నాలు, రాస్తారోకోలు చేయడం జరిగిందన్నారు. తాను ఇచ్చిన మాట ప్రకారం ఎట్టకేలకు హై లెవెల్ బ్రిడ్జిని ప్రారంభించి ప్రజల కళను నెరవేర్చుతున్నామని తెలిపారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని ఈ సందర్భంగా తెలిపారు. నూతన హైలెవెరి బ్రిడ్జి ప్రారంభించడానికి రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు గ్రామస్తులు, ప్రయాణికులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం హై లెవెల్ బ్రిడ్జి రోడ్డు నిర్మాణ పనులను కరీంనగర్ అడిషనల్ కలెక్టర్, అర్ డి ఓ మహేశ్వర్ లు వచ్చి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో రాజేశ్వరి, చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్, రామడుగు, చొప్పదండి, గంగాధర ఎస్సైలు సురేందర్, గొల్లపల్లి అనూష, కిరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మరవేని తిరుపతి ముదిరాజ్, కొక్కెరకుంట సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల రమేష్, పంజాల శ్రీనివాస్ గౌడ్, కర్నె శ్రీను, అమిరిశెట్టి సుధాకర్, నర్సింగరావు, శ్యామ్ సుందర్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## తిరుపతిలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**తిరుపతి, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పవన్ కళ్యాణ్ అభిమానులు, జనశ్రేణులు సోమవారం ఘనంగా ఆయన జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా తిరుపతిలోని 12, 17, 3 వార్డ్ ల అధ్యక్షులు హేమ కుమార్, రుద్ర కిషోర్, మనోజ్ లు పవన్ కళ్యాణ్ బర్త్డే కేకులను కట్ చేసి అన్నదానం, మొక్కలు నాటు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా తిరుపతి జనసేన పార్టీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా పవన్ కళ్యాణ్ అభిమానులకు ఈరోజు పెద్ద పండుగని, మా అధినేత పిలుపుమేరకు తిరుపతిలో పలుచోట్ల మొక్కలు నాటడం జరిగిందని, పలువురు పవన్ కళ్యాణ్ పేరిట పూజా కార్యక్రమాలు నిర్వహించారాని.. పవన్ కళ్యాణ్ కు ఆ వారాహి తల్లి ఎప్పుడు అండగా ఉంటుందని, ఆయన మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని, ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మా అధినేతపై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. పవన్ కళ్యాణ్ లాంటి మంచి మనసున్న మనిషి స్థాపించిన జనసేన పార్టీలో మేము పనిచేయడం మా అదృష్టమని కిరణ్ రాయల్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని జనసేన, టిడిపి, బిజెపి కూటమి ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులందరూ పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యుత్ ప్రమోషన్లలో... రూల్ అప్ రిజర్వేషన్ అమలు చేయాలి



**మోత్కూరు, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** విద్యుత్ శాఖ సంస్థలో గత 30 సం.రాలుగా కొనసాగుతున్న రూల్ అప్ రిజర్వేషన్ కి వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకువస్తున్న వివాదస్పదమైన ఆర్డర్స్ టి.ఓ.ఓ 954, ఎన్.ఓ.ఓ 37, వీ.వో.వో 101,టి.జి.వో 062, నీ వెంటనే రద్దు చేయాలని అసిస్టెంట్ లైన్ మెన్ అడేపు శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలుపుతూ విధులు నిర్వహించాలని సోమవారం మోత్కూరు మండలం అనాజి పురం సబ్ స్టేషన్ లైన్ మెన్ ఆడెపు శ్రీకాంత్ తెలిపారు. శ్రీకాంత్ మాట్లాడుతూ గత 30 సం.రాల నుండి విద్యుత్ సంస్థలో కొనసాగుతున్న రూల్ అప్ రిజర్వేషన్ కి వ్యతిరేకంగా తీసుకొస్తున్న ఆర్డర్స్ అన్నిటిని రద్దు చేయాలని, ప్రమోషన్లలో రూల్ అప్ రిజర్వేషన్ అమలు చేయాలని లేనిచో పోరాటానికి సిద్ధమవుతామని తెలిపారు.

## మోత్కూరులో వైయస్సార్ కు ఘన నివాళి



**మోత్కూరు, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి 15 వ వర్ధంతి సంధ్భంగా కాంగ్రెస్ నాయకులు సోమవారం మోత్కూర్ మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తా లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుఱ్ఱం కవిత లక్ష్మీ నర్సింహారెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి ఆవిలమల్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కారు పోతుల వెంకన్న గౌడ్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి,పురుగుల నర్సింహ,బయ్యని రాజు, కోమటి మచ్చగిరి, జనార్ధన్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ములకలపల్లి గ్రామస్తులకు కన్నీరు మిగిల్చిన వర్షాలు

### ప్రజలకు అండగా నిలుస్తా: సర్పంచ్ రాంప్రసాద్

**డోర్నకల్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు ఆకేరు ఏరు ఉధృతంగా ప్రవహించడంతో గ్రామంలో పూర్తిగా స్తంభించిన వ్యవస్థ ములకలపల్లి గ్రామంలోని వరద బాధితులకు అండగా నిలుస్తూ నిత్యవసర సరుకులు అందజేశారు. మాజీ సర్పంచ్ జవాజ్ రాంప్రసాద్ వరద తాకిడికి నష్టపోయిన కుటుంబాలకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. సోమవారం మండలంలోని ములకలపల్లి గ్రామంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ములకలపల్లి గ్రామానికి కన్నీరు మిగిల్చింది.. ఆకేరు వరధలో ములకలపల్లి గ్రామంలో ఇల్లులు పూర్తిగా మునిగి పోయాయి ఇల్లలో ఉన్న సామాన్లు వరదల్లో కొట్టుకుపోయింది. మహబూబాద్ ఖమ్మం ప్రధాన రహదారి బ్రిడ్జి నిర్మాణం పూర్తిగా నేలమట్టం అయిందని రెండు జిల్లాల రాకపోకలు స్తంభించి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కోటన పరిస్థితి నెలకొంది గత రెండు రోజుల నుంచి డోర్నకల్ సీఐ రాజేష్ పర్యవేక్షణలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. సుమారు 50 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన గణేష్ నర్సరీ సాగు చేస్తే పూర్తిగా నేలమట్టం అయింది. నర్సరీ సాగు చేస్తున్న వ్యాపారి బాబు గుమస్తా మచ్చ ప్రకాష్ విలపించారు. ఆశలతో పెట్టుబడి పెట్టి తీరం మిరపనారు చేతికొచ్చి దశలో వరధల తాకిడికి పూర్తిగా నేలమట్టం అయిందని విలపించారు వరదలో సర్వం కోల్పోయిన గ్రామ ప్రజలకు మాజీ సర్పంచ్ రాంప్రసాద్ బియ్యం,





నిత్యావసర సరుకులు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాంప్రసాద్ మాట్లాడుతూ గత రెండు వందల సంవత్సరాల నుంచి ఇలాంటి పరిస్థితి గ్రామన్నికి రాలేదని, పూర్తిగా గ్రామ వ్యవస్థ మొత్తం గాడి తప్పిందని విద్యుత్ సరఫరా నిలిచి పోయిందని ధికారులు వెంటనే గ్రామంలో పర్యటన చేసి గ్రామంలో విద్యుత్, రోడ్డు పనులు ప్రారంభించాలని కోరారు.

## పాలకుర్తిలో ఘనంగా వైఎస్ వర్ధంతి

### నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**పాలకుర్తి, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజక వర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సి రెడ్డి ఆదేశాలమేరకు దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్.వైఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, యూత్, యువజన నాయకులు, తదితరులున్నారు.

## గోకవరంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



### పవన్ జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

గోకవరం సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్): జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన గోకవరంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో జన సైనికుల నడుమ అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, జనసేన జెండాను ఆవిష్కరించి, అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి పవన్ కృషి చేస్తున్నారని, గ్రామ స్వరాజ్యం దిశగా పవన్ అడుగులు వేస్తున్నారని ఆయన అన్నారు. మా అధినేత పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి పుట్టినరోజు కావడంతో రాష్ట్రమంతటా ఆయన జన్మదిన వేడుకలు జనసైనికులతో పాటు మెగా అభిమానులు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారని, అదే తరహాలో జగ్గంపేట నియోజకవర్గం అంతా పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకుని సేవా కార్యక్రమాలతో పాటుగా మానవాళికి ఆక్సిజన్ ను సమకూర్చే మొక్కలను ప్రతి మండల కేంద్రాలలో నాటడం జరిగిందని ఆయన తెలిపారు. పవన్ యోగక్షేమాలు కోరుతూ పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ పదిలం మురళి, టౌన్ యూత్ కన్వీనర్ దోసపాటి సుబ్బారావు, మిరియాల గాంధీ, మండల మీడియా విభాగం అధ్యక్షులు మహిపాల పాండురాజు, మండల ప్రధాన కార్యదర్శి చల్లపల్లి దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు తమటపు కన్నబాబు, విద్యా కమిటీ చైర్మన్ నక్కా రామరాజు, గుబ్బలమ్మ ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు అలమండ శివాజీ, గుబ్బాలమ్మ ఆలయ కమిటీ డైరెక్టర్ మహిపాల గణేష్,ఉంగరాల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## జిట్టా ఆరోగ్యం కోసం దర్గాలో ప్రార్ధనలు



**వలిగొండ, సెప్టెంబరు 2 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన జిట్ట బాలకృష్ణారెడ్డి అభిమాని మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ జిల్లాలోని తొర్రూరు దగ్గరలో ఉన్న అన్నారం షరీఫ్ దర్గాలో 20 మంది జిట్టా అభిమానులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలకృష్ణారెడ్డి అమ్మ కీ.శే జిట్టా రాధమ్మ పేరు మీద ఫౌండేషన్ ఏర్పాటు చేసి యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేశారు. అంతే కాకుండా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఆయన సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందడం చాలా బాధాకరమని బాల కృష్ణారెడ్డి అభిమానులు ఎంతో భావోద్వేగానికి లోనవుతున్నామని అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థన (ఫాతేహా)చేశామని తెలిపారు. అనంతరం భక్తులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిట్ట అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వైఎస్ఆర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు
- ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** నియోజకవర్గం ఎండపెల్లి మండలంలోని రాజరాంపల్లి పాతగూడూర్ గ్రామాలకు మధ్య గల వంతెనను సోమవారం ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండల నాయకులు,అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమానికి ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కీ.శే డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి15 వ వర్ధంతి సందర్భంగా ఎండపెల్లి మండలం రాజరాంపల్లి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వెల్గటూర్ మండలం పాశిగామ గ్రామంలోని ముంపు ప్రాంతాలను పరిశీలించి స్థానిక హరిత హెూటల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించి నిర్వాసితులతో మాట్లాడారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రాజరాంపల్లి పాతగూడూర్ గ్రామాల మధ్య గల పాత వంతెన మొత్తం మునిగి పోవడం జరిగిందని,కొత్త వంతెన 90 శాతం పూర్తి అయినప్పటికీ విద్యుత్ వైర్ల వలన రాకపోకలకు ఆటంకం కలుగుతుందని



దీని గురించి విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడటం జరిగిందని వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. కడెం ప్రాజెక్ట్ నుండి కూడా నీటిని విడుదల చేయడం వల్ల గోదావరిలోకి భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరుతుందని కాబట్టి లోతట్టు ప్రాంతాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని,ముఖ్యంగా శిథిలావస్థలో ఉండి కూలిపోయే స్థితిలో ఉన్న ఇళ్లలో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలనీ,వాగులు చెరువులకు నీరు చేరె అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సూచించారు. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి నిర్వాసితులకు అన్ని వసతులు కల్పించాలని,ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని వరదల వల్ల గ్రామాల్లో చాలా రోడ్లు దెబ్బతినడం జరిగిందని,వాటికి కూడా తాత్కాలికంగా మరమత్తులు చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని,విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్ల పట్ల ప్రజలు జాగ్రత్త ఉండాలని ప్రజలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్, అధికారులు, పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎవరికి ఎటువంటి సహాయం అవసరం ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని, సహాయం అందించడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో వైఎస్ఆర్ వర్ధంతి



**వలిగొండ, సెప్టెంబరు 2 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని వలిగొండ మండల కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై ఆటపాటలతో అవగాహన

### నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి



**నాగారం, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** నాగారం పురపాలక సంఘ కార్యాలయంలో తెలంగాణ సాంస్కృతిక కళాబృందం ఆధ్వర్యంలో సోమవారం పరిసరాల పరిశుభ్రత గురించి పాటలు పాడుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మీ ఇంటి పరిసరాలలో చెత్తను ఆరుబయట పడేయకుండా చెత్త ఆటోలకు అందించాలని, కోరుచూ పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ జి.రాజేంద్రకుమార్, మున్సిపల్ మేనేజర్ కే.చంద్రశేఖర్, తెలంగాణ సాంస్కృతిక కళాబృంద సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ కనుసన్నల్లో అక్రమ నిర్మాణాల జోరు



**కీసర, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** నిబంధనలకు విరుద్ధంగా పాత ఇంటిపై అదనపు నిర్మాణాలు నిర్మించడం ఎంతవరకు సమంజసం. నాగారం మున్సిపల్ 12వ వార్డు సింహాద్రి కాలనీ పెట్రోల్ బంక్ పక్కన నాగారం మెయిన్ రోడ్డు బాలాజీ మహేష్ మిఠాయి భండారు పాత ఇంటిపై అదనపు అక్రమ ఫ్లోర్ నిర్మాణం చేస్తున్నా, నిర్మాణదారుడి నిర్వాహకం. నాగారం మున్సిపల్ పరిధిలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలకు నెలవుగా మారుతుంది. ఏమన్నా అంటే నేను గత బీఆర్ఎస్ 10 ఏళ్ల అనుభవం ఉన్న వ్యక్తిని, నాయకుడిని నన్నెవరూ ఏం చేయలేరు అనే పోకడలు నాగారం మున్సిపల్ పరిధిలో అంతులేని విధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఎవరు నోరు మెదపక పోవడం విడ్డూరంగా కనిపిస్తోంది. ఇక వివరాల్లో కెళితే నాగారం మున్సిపల్ 12వ వార్డు నాగారం నుండి కీసర వెళ్లే మెయిన్ రోడ్డు రహదారి పక్కన పెట్రోల్ బంకు ఉంది దాని ప్రక్కనే బాలాజీ మహేష్ మిఠాయి బండారు షాప్, పాత ఇంటిపై అదనపు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా నాగారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోరా అంటూ సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఈ పాత ఇంటి అక్రమ నిర్మాణపై చర్యలు తీసుకోవసిందిగా స్థానిక ప్రజాసంఘాలు, నాయకులు డిమాండ్ చేశారు.

## ఏ ఆదరణ లేని మహిళలకు...

### ప్రతీ నెల ఉచిత బియ్యం పంపిణీ

### విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల



**గోకవరం, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** ఆకలి బాధతో పేదవారు ఎవరు కూడా బాధ పడకూడదనే సంకల్పంతో ఉచిత బియ్యం పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన్నట్లు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా గోకవరంతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన పలువురు నిరుపేదలు, భర్తను కోల్పోయి ఏ ఆదరణ లేని మహిళ కుటుంబాలకు ప్రతి నెల 25 కేజీల బియ్యం బస్తాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. గత కొంత కాలంగా ప్రతి నెల దిగ్విజయంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ నెలకు సంబంధించి వీర్లంక పల్లి గ్రామంలోని వల్లభశెట్టి రమేష్, స్థానిక న్యూ అంబేద్కర్ కాలనీ లోని మందపాటి మణిరత్నం, అచ్చయ్య పేటకు చెందిన పడాల వెంకన్న, కొర్పు శ్రీను మృతి చెందిన పలువురు కుటుంబాలకు కంబాల శ్రీనివాసరావు సిబ్బంది 25 కేజీల బియ్యం బస్తాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, పాల్గొన్నారు.

## నాచారంలో వైఎస్ వర్ధంతి వేడుకలు



**నాచారం , సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భం గా నాచారంలో ని రాజశేఖర్ రెడ్డి విగ్రహాని కి పూలమాల వేసి నివాళు లర్పించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా వైయస్సార్ చేసిన సేవలు ఎన్నో పథకాలు పేద ప్రజల కోసం నిత్యం ప్రజా సేవలు అంకితమైన గొప్ప నాయకుడని సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బండారం శ్రీకాంత్ గౌడ్, నాచారం మహంకాళి దేవస్థానం చైర్మెన్ క్రిష్ణ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వసునూరి ప్రకాష్ రెడ్డి, కొంపల్లి బాలరాజ్, రామ్ రెడ్డి, మెతుకు శ్రీనివాస్ రెడ్డి, నూతులకంటి రాజు, సంతోష్ రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఉమా, నెమలి సునీల్ రెడ్డి, నర్సింగ్ రావు, ఏళ్ళు బాయి, భారతమ్మ, రేవంత్, నల్లవెలి మహేష్ ముదిరాజ్, సేవాదళ్ వెంకటేష్, ఎడ్ల అంజయ్య, శ్రీమంత్ గౌడ్, అజీమ్, ఫిరోజ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల పెంపకం దారుల.. సహకార సంఘాల ఎన్నికలు ఒకేసారి జరిపించాలి

### డాక్టర్.కొమ్ము అశోక్ యాదవ్, కడారి అయిలన్న కురుమ

**కరీంనగర్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా కేంద్రంలో గణేష్ నగర్ బద్దం ఎల్లారెడ్డి భవన్ లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదాల సంఘం జిల్లా అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్ కురుమ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, రాష్ట్ర కార్యదర్శి కడారి అయిలన్న కురుమ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుచున్న ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల అన్ని జిల్లాల ఎన్నికలు ఏక కాలంలో ఒకేసారి జరిపించాలన్నారు. స్వర్గీయ కాలువ నర్సన్న యాదవ్ ఆశయ సాధన కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పెంపకం దారులకు ఎన్సీడీసీ, నాబార్డ్ ద్వారా 75 శాతం సబ్సిడీతో అర్హులైన గొర్రె కాపరులకు పది లక్షల వరకు లోన్ ఇవ్వాలని, ప్రమాదవశాత్తు పిడుగు పడి, పాముకాటుకు చనిపోయిన వారికి పది లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, అదే విధంగా గొర్రెలకు కూడా





ఇన్సూరెన్స్ ఇవ్వాలని, కాపరులకు ఫారెస్ట్ అధికారుల వేధింపులను అరికట్టాలని. అడవిలో గొర్రెలు మేపుకొనుటకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో కరీంనగర్ నియోజకవర్గ అధ్యక్షులు సందవేణి ప్రసాద్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం కొమురన్న యాదవ్ జిల్లా కార్యదర్శి చిగుర్ల కొమురయ్య కురుమ టౌన్ ప్రెసిడెంట్ గూడెం శ్రీనివాస్ రాజు యాదవ్ దాడి రాజబాబు యాదవ్ గంగం లింగయ్య రాధారపు కుమార్ యాదవ్ మహేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆకేరు ప్రవాహానికి సర్వం కోల్పోయిన ములకలపల్లి

**డోర్నకల్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి ఆకేరు ప్రవాహానికి సర్వం కోల్పోయిన ములకలపల్లి మోదురుగడ్డ తండా దుబ్బ తండా గ్రామాల ప్రజలకు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్ ఆదేశాలతో నిత్యవసర సరుకులు కూరగాయలు పంపిణీ చేసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లూరి గంగాధర్. బత్తుల శ్రీనివాస్ తాల్లూరి హనుమ. సోమవారం మండలంలోని ముల్కలపల్లి అంధనాలపాడు శివారు మోదులుగడ్డ తండా దుబ్బ తండ వరద బాధితులకు డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ ఆదేశాలతో నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ అత్యధిక వర్షపాతంతో రెండు రోజుల పాటు కురిసిన భారీ వర్షానికి ఆకేరు పరిసర ప్రాంత ప్రజలు వరద తాకిడికి నిత్యవసర సరుకులు కొట్టుక పోవడంతో ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ ఆదేశారా అంశం బాధిత కుటుంబాలకు కూరగాయలు సరుకులను అందజేయడం జరిగిందని తెలిపారు. గత రెండు వందల సంవత్సరం నుండి ఇంత పెద్ద ఎత్తున వర్షం ఆకేరు రావడం జరిగిందని రైతులు వరి మిర్చి పత్తి సాగు చేసి వరద తాకిడికి కొట్టుకపోవటంతో చాలా దీనమైన స్థితిలో ఉండటం చూసి బాధేస్తుందని ఏటి



పక్కన ఉన్న స్తంభాలు ట్రాన్స్ఫారాలు పూర్తిగా వరదకు కొట్టుకుపోయాయని ఎమ్మెల్యే చెరువుతో కొద్దిరోజుల్లో పనులు పూర్తి చేయిస్తారని. రైతులు ధైర్యంగా ఉండాలని. ములకలపల్లి బ్రిడ్జి కుంగి పోవటంతో రాకపోకలు సంభవించాయని అధికారులు ఎమ్మెల్యే పనులు పూర్తి చేస్తారని ప్రజలు ఎలాంటి అధైర్య పడకూడదని ధైర్యంగా ఉండాలని పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకుంటుందని గంగాధర్ అన్నారు. వారి వెంట గాజుల వేణు ఎడమ కంటి రవి. ఫరీద్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# రైతులు పంట నష్టం వివరాలు అందజేయాలి

- వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తులు చేపట్టాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల వల్ల రైతులు పండించిన పంటలు నష్ట పోయిన పంటల వివరాలు త్వరిత గతిని ప్రభుత్వం అందజేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్పి వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట నష్టం వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే ప్రభుత్వానికి పంపాలని సూచించారు. వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖ, రెవెన్యూ పోలీస్ శాఖ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వర్షాల కారణంగా ప్రాణ ఆస్తి నష్టం లేకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన మరమత్తు చర్యలు చేపట్టడంతో పాటు పూర్తిస్థాయి మరమ్మత్తుల కోసం ప్రభుత్వానికి అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.అన%శీ%తరం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ జిల్లాలో వర్షాల కారణంగా చెరువులు కుంటలు నిండడంతో పాటు వాగుల్లో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుందని అలాంటి చోట్లకు ప్రజలు వెళ్లకుండా అవసరమైన అన్ని రకాల జాగ్రత్త చర్యలు



చేపట్టినట్లు తెలిపారు. చెరువు కట్టలు బలహీనంగా ఉన్న చోట నీటి పడదల శాఖ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో స్థానిక రైతులతో కలిసి అవసరమైన మరమత్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వాగులు వంకలు రోడ్లపై ప్రవహిస్తున్న చోట ఆ వైపు ప్రజలు వెళ్లకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో ప్రాణా నష్టం జరగకుండా అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు, అధికారులు అందరూ అన్ని మండలాలలో క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు, తెలిపారు.జిల్లా స్థాయిలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కంట్రోల్ రూమ్ కు వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించేలా ప్రత్యేక యంత్రాంగాన్ని నియమించి కంట్రోల్ రూమ్ లో 24 గంటలు సిబ్బందిని అందుబాటులో ఉంచి, ఆయా శాఖల అధికారులను అప్రమత్తం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి చెవిరెడ్డి సాయం రెండు లక్షలు

### గాయపడ్డ వ్యక్తికి 50 వేలు సాయం చేస్తానని ప్రకటన

**తిరుపతి, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** చంద్రగిరి నియోజకవర్గంలో ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా పరుగెత్తుకుని వచ్చే చెవిరెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలకు ఫ్లెక్సీ కడుతూ విద్యుత్తు షాక్ కు గురై మరణించిన ఆ కుటుంబానికి రెండు లక్షలు, గాయపడిన వ్యక్తి వైద్య ఖర్చులకు రూ.50వేలు ఆర్థిక సాయం చేస్తున్నట్లు ప్రకటించారు. ఫ్లెక్సీలు కడుతూ జరిగిన ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి ధైర్యం చెబుతూ గాయపడ్డ వ్యక్తిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీతో సంబంధం లేకుండా ప్రమాదం జరిగిన వెంటనే ఆసుపత్రికి వచ్చిన చెవిరెడ్డి ఆర్థిక సాయం కూడా ప్రకటించి తన ఉదారతను చాటుకోవడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. రామచంద్రాపురం మండలం అనుప్పల్లి పంచాయతీలో జనసేనా పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించడానికి సోమవారం ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తుండగా ప్రమాద వసాత్తు 11కేవీ విద్యుత్తు తీగలు తగిలి విద్యుత్తు షాక్ కు గురయ్యారు.ఈ ఘటనలో గోపీ అనే వ్యక్తి అక్కడికక్కడే మరణించగా మధురాయల్‌కు తీవ్ర గాయాలయ్యాయి గ్రామస్తులు చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. సమాచారం తెలిసిన వెంటనే చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి హుటాహుటిన రుయా ఆసుపత్రికి చేరుకుని గాయపడ్డ వ్యక్తిని పరామర్శించి మెరుగైన వైద్యం కోసం రూ.50వేలు ఆర్థిక





సాయం చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రమాదంలో మరణించిన గోపీ కుటుంబానికి రెండు లక్షలు ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రకటించారు. ఫ్లెక్సీల ఏర్పాటు చేయడం వల్ల ఒక వ్యక్తి మృతి చెందడం, మరొకరు గాయపడటం పట్ల తీవ్ర ఆవేదనకు గురైన చెవిరెడ్డి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మృతుడి కుటుంబానికి జమాల్ ఖాన్ సాయం

**కూనవరం, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** కరెంటు పనులు చేసుకుంటూ ఇంటింటికి తిరుగుతూ చిన్నపాటి కుటుంబాన్ని నెట్టుకుంటూ రెక్కల కష్టంపై బ్రతుకు బండిని లాగుతున్న ఓ కుటుంబ యజమాని కరెంటు మృత్యు రూపంలో కాటేసి ఆ కుటుంబాన్ని అంధకారంలో కి నెట్టేసింది. కూనవరం మండలం పల్లూరు గ్రామానికి చెందిన ఆవుల వెంకట రామారావు (28) అనే యువకుడు ఆదివారం కరెంటు పనులు చేసేందుకు ఓ ఇంటికి వెళ్లి మరమ్మత్తులు చేస్తున్న క్రమంలో దురదృష్టవశాత్తు విద్యుత్ ఖాతానికి లోనై మృతి చెందాడు. మృతునికి భార్య ఒక 11 నెలల పసిపాప ఉన్నారు. పిల్లల ఆలాన పలనా చూడకుండానే జీవితంలో ఇంకా ఎన్నో అనుభవించాల్సిన వ్యక్తి తన కుటుంబాన్ని పోషించుకుంటూ ముందుకు వెళ్లాల్సిన తరుణంలో కరెంటు రూపంలో కాటు వేయడంతో ఆ కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. విషయం తెలుసుకున్న ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ సోమవారం హుటాహుటిన పల్లూరు గ్రామానికి చేరుకొని ఆవుల వెంకట రామారావు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కష్టాలకు ఎదుర్కొనేందుకు మనో నిబ్బరం కు మించిన శక్తి లేదని ఆ దైవమే కుటుంబానికి ఒక చక్కటి దారి చూపిస్తుందని విధివిబ్రాత ఎవరూ మార్చలేరని



ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఎంత సాయం చేసిన జరిగిన నష్టాన్ని ఎవరు పూడ్చ లేరని తన వంతు సాయంగా జేకే సిటీ ద్వారా ట్రస్ట్ నగదును, వెంకట రామారావు భార్య వెంకటరమణకు అందజేశారు. పరామర్శించిన వారిలో కూనవరం గ్రామ పెద్దలు ఏడవల్లి భాస్కర్ రావు, షేక్ రసూల్, శ్రీమంతుల సతీష్, సీతారాములు, విజయ్, కర్ణాటి శ్రీను, సత్యనారాయణ గోపాలం తదితరులు పాల్గొన్నారు.

## డ్యూటీకి రాని వైద్యులను సస్పెండ్ చేయాలి

### డిఎంహెచ్ ఓకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్



**పాలకుర్తి, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** జనగామ జిల్లా పాలకుర్తి మండలం కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ తనిఖీ చేస్తున్న సమయంలో అందుబాటులో లేని వైద్యులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిఎంహెచ్ఓ రవీందర్ కు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్,సమయానికి రాని వైద్యుల అటెండెన్స్ రిజిస్టర్లను రికార్డులను ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం హాస్పిటల్ని తనిఖీ చేసిన.జిల్లా కలెక్టర్ రోగుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు.

## మాట తప్పని మహానేత రాజశేఖర్ రెడ్డి

### టెక్కలి నియోజకవర్గం సమన్వయకర్త పేరాడ తిలక్



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** ఆరోగ్యశ్రీ, ఫీజరీయంబర్స్ మెంట్ పథకాలు అమలు ద్వారా ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయుడని వైఎస్ఆర్సీపీ టెక్కలి నియోజక వర్గం ఇంచార్జీ పేరాడ తిలక్ అన్నారు. వైఎస్ఆర్ 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం టెక్కలి ఇందిరా గాంధీ జంక్షన్ వద్ద గల రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు సంక్షేమ పథకాలకు ఆరాధ్యుడని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయుడని అన్నారు.మాట తప్పని,మడమ తిప్పని మహానేత వైఎస్ఆర్ అన్నారు. పిల్లలు చదువులు,కుటుంబ వైద్య ఖర్చులు భరించలేక పేదల జీవితాలు దుర్భరమౌతున్న సమయంలో ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలు సామాన్యుల ఇంటిలో వెలుగులు నింపాయని అన్నారు.ఆరోగ్యంతోపాటు,పేదల పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లుగా ఎదిగారని ఆయన అన్నారు.భూమున్న ప్రతీ రైతుకు పట్టాదారు పాసు పుస్తకం,టైటిల్ డీడ్ జారీ చేసి బ్యాంకులు ద్వారా పంట రుణాలు అందించి ఆదుకున్న రైతు నేస్తం వైఎస్ఆర్ అన్నారు.సూపర్ సిక్స్ అమలు చేయాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని,ఎన్నికల ముందు ఒక మాట,అధికారంలో ఉన్నపుడు మరో మాట చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు.

## సంక్షేమ సారధి వైఎస్ రాజశేఖర్ రెడ్డి

### రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా



**కోరుకొండ, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** తెలుగు ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న మహెూన్నత వ్యక్తి,దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి అని రాష్ట్ర వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. సోమవారం కోరుకొండ మండలం కాపవరం జంక్షన్ నందు దివంగత నేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి15వ వర్ధంతి కార్యక్రమాన్ని కోరుకొండ మండల నాయకుల సమక్షంలో చేపట్టిన కార్యక్రమానికి జక్కంపూడి రాజా ముఖ్యఅతిథిగా హాజరై వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ ఈ తరం ప్రజలే కాక భవిష్యత్తు తరాల ప్రజలు కూడా మరువలేని గొప్ప నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రంగసాయిపేటలో వైఎస్ఆర్ వర్ధంతి



**వరంగల్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 42వ డివిజన్లో సోమవారం వైయస్సార్ వర్ధంతి సందర్భంగా రంగసాయిపేట నెహ్రూ విగ్రహం దగ్గర వైయస్సార్ 15వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి కాంగ్రెస్ నాయకుడు జినుక రమేష్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు విలాసాగరం శ్రీనివాస్ చిన్న శంకేసి అనిల్ కుమార్ బొలుగొడ్డు అనిల్ వడ్డే శిరీష్ పాలకుర్తి సుమన్ మునుకుంట్ల చంద్రమౌళి ఉప్పునూతల శివ ముల్కనూరి నవీన్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ మీటర్ రీడర్లకు...
## ఎస్ క్రో ఎకౌంట్ ద్వారా జీతాలు చెల్లించాలి
### మీటర్ రీడింగ్ వర్కర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎం.యుగంధర్

**శ్రీకాకుళం, సెప్టెంబరు 2 (నిఘా న్యూస్):** విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికులకు ఎస్ క్రో అకౌంట్ ద్వారా జీతాలు చెల్లించాలని విద్యుత్ మీటర్ రీడింగ్ వర్కర్స్ అసోసియేషన్ (ఏ.ఐ.టి.యు.సి.అనుబంధం) గౌరవాధ్యక్షులు ఎం యుగంధర్ డిమాండ్ చేసారు.టెక్కలిలో అనేక ప్రాంతాలకు సంబంధించిన కార్మికులతో కలిపి ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ టెక్నికల్ ఏఈ శ్రీనివాసరావుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం యుగంధర్ మాట్లాడుతూ గత రెండుసార్లుగా మీటర్ రీడింగ్ వర్కర్స్ ప్రభుత్వాన్ని విన్నవించినప్పటికి ప్రభుత్వం ఎస్ క్రో ద్వారా జీతాలు చెల్లించ నందువలన కాంట్రాక్టర్లు కార్మికులకు సకాలంలో జీతాలు వేయకుండా కార్మికులకు అనేక ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ఒప్పందం ప్రకారం కార్మికుల ఈఎస్ఐ, పి.ఎఫ్.లు ఖాతాలలో కొంతమంది కాంట్రాక్టర్లు జమ చేయడం లేదని, దీనివలన కార్మికులు అనేక అసౌకర్యాలకు గురి అవుతున్నారని ఆరోపించారు. విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేసి 28 వేల రూపాయలు జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీటర్ రీడింగ్ జిల్లా అధ్యక్షులు కుమారస్వామి, టెక్కలి డివిజన్ నాయకులు శ్రీనివాస రావు, కొండాన ప్రసాద్, రాము, సతీష్ మీటర్ రీడింగ్ కార్మికులు పాల్గొన్నారు.

## కట్టు కాలువ పునరుద్ధరణ పనులు ప్రారంభం



**తూప్రాన్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలోని పెద్ద చెరువుకు వచ్చే కట్టుకాలువ కొన్ని సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురై పిచ్చి మొక్కలు పొదలతో నిండి పేరుకుపోయింది మ్యాడిక చెరువులో నుండి వచ్చే వరద నీరు సాఫీగా వెళ్లడం లేదని ఫిర్యాదురాగా తక్షణమే స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతికృష్ణ హిటాచి జెసిబి సహాయంతో కాలువలోని చెత్తా చెదారం పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, బొల్లు నాగులు, సత్యనారాయణ, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## త్వరలో ఎల్లంపల్లి నుండి నీటి విడుదల
### ఎల్లంపల్లి ప్రాజెక్టును పరిశీలించిన విప్ అడ్లూరి



**ధర్మపురి, సెప్టెంబర్ 2(నిఘా న్యూస్):** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సోమవారం ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులతో కలిసి ఎల్లంపల్లి ప్రాజెక్టును పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో పై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణలో కడెం, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల గేట్లను ఎత్తి వరద నీటిని విడుదల చేయడం ద్వారా ఎల్లంపెల్లి ప్రాజెక్ట్ లోకి భారీగా వరద నీరు వచ్చి చేరడం జరుగుతుందని,ఇరిగేషన్ శాఖ మంత్రి, ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రాజెక్ట్ గేట్లను ఎత్తి నీటిని కిందికి విడుదల చేయడం జరుగుతుందని, గోదావరిని అనుకొని ఉన్న గ్రామాల ప్రజలు ఎవ్వరు భయపడాల్సిన అవసరం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష చేయడం జరుగుందని,ఇరిగేషన్ అధికారులు ఎప్పుడు ఇక్కడే ఉంటూ పై నుండి ఎంత ఇన్ ఫ్లో వచ్చిన లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గేట్లు ఎత్తి పర్యవేక్షణ చేయడం జరిగిందని తెలిపారు.విప్ లక్ష్మణ్ కుమార్ వెంట ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

## రుణమాఫీపై కుటుంబ సర్వే



**మోత్కూరు, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** మోత్కూరు రైతు సేవా సహకార సంఘం చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం వ్యవసాయ శాఖ అధికారులను నియమించారని, రైతులు అందరూ వ్యవసాయ శాఖ అధికారులకు సహకరించి ఈ అవకాశాన్ని సద్వినియోగించు కోవాలని తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ చిన్నచిన్న తప్పొప్పుల వలన రుణమాఫీ కానీ రైతులందరికీ కూడా ప్రభుత్వం ఖచ్చితంగా తదుపరి సర్వే చేసి మాఫీ చేస్తుందని అన్నారు.ఈ కుటుంబ సర్వే కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి.కీర్తి, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు టి.గోపీనాథ్,ఎం.అశోక్,ఏ.వేణు రైతులు పాల్గొన్నారు.

# టీటీడీకి ఒక్కో లడ్డూపై.. 12రూపాయల లాభం

- ఒక్కో ఆధార్ కార్డుపై రెండు లడ్డూల ఆంక్షలు ఎత్తివేయాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్

**తిరుమల సెప్టెంబర్ 2(నిఘా న్యూస్):** తిరుమల లడ్డూలపై ఆంక్షలు ఎత్తివేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ప్రకటనలో డిమాండ్ చేశారు. టీటీడీ ఈఓ శ్యామలరావు అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరిలు తిరుమల లడ్డూపై ఆంక్షలు విధిస్తూ చేసిన ప్రకటన అర్థం లేనిదని, తక్షణం ఈ ఆంక్షలను ఎత్తివేయాలని ఆయన ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తిరుమల ఆలయానికి భక్తుల తాకిడి విపరీతంగా పెరిగిందని, కరోనా తర్వాత లక్షల సంఖ్యలో భక్తులు పోటెత్తుతున్నారని అనేకమంది దర్శనం కాకుండానే అఖిలాండం వద్ద మొక్కు తీర్చుకొని వెనక్కు వెళుతూ, లడ్డు ప్రసాదాన్ని తమ వెంట తీసుకుని వెళ్లి బంధువులకు, స్నేహితులకు పంచి పెడుతున్నారని ఇటీవల ఇదో ఆచారంగా మారిందని గుర్తు చేశారు.

ఎవరో పెళ్లిలో లడ్డూలను పంచిపెట్టారని, ఆ కారణంగా దుర్వినియోగాన్ని అరికట్టడానికి ఈ విధానం తీసుకువచ్చామని చెప్పటం అర్థరహితమైందని ఆయన ఆ ప్రకటనలో విమర్శించారు. పెద్ద సంఖ్యలో లడ్డూల కొనుగోలును నియంత్రించడానికి విధి విధానాలు రూపొందించాలి మినహా ఆధార్ కార్డుకు రెండు లడ్డులే అని పరిమితి విధించడం సమంజసం కాదని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రస్తుతం లడ్డూ తయారీకి రూ.38 లు ఖర్చవుతున్నదని ఆమేరకు చూసినా ఒక్కో లడ్డుపై టీటీడీకి 12 రూపాయలు లాభం చేకూరుతుందని అన్నారు.వాస్తవంగా దళారుల తీవ్రత పెరుగుతున్నది దర్శనాల వద్ద, రూముల కేటాయింపు వద్ద అనే విషయాన్ని మరిచి ఏ దళారీ గొడవలు లేని లడ్డూలకు రేషన్ పెట్టారని, దర్శనాల్ని క్రమబద్ధీకరించే విషయం మరిచారని తీవ్రంగా విమర్శించారు. సాధారణ ప్రజానీకానికి లడ్డూల్ని దూరం చేయడం అంటే బ్లాక్ మార్కెటింగ్ ను ప్రోత్సహించడమేనని ఆయన ఆ ప్రకటన విమర్శించారు.




వీఐపీలకి, రాజకీయ నాయకులకి పెద్ద సంఖ్యలో లడ్డూలు తీసుకు వెళుతున్న పద్ధతిని మార్చగలరా అని ఆయన ప్రశ్నించారు. సామాన్యులకి ఓ రూలు పెద్దలకు మరో రూలా అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. తక్షణం టిటిడి యాజమాన్యం రేషనింగ్ వైఖరి విడనాడాలని కోరారు.

## రెండు వేల గజాల...
# పార్కు స్థలాన్ని కొల్లగొట్టిన కేటుగాళ్లు
### పక్క ప్లాటు నంబరుతో బై నంబరు వేసి రిజిస్ట్రేషన్లు



**బాలాపూర్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్లో బాలాపూర్ సర్వే నంబర్ 75/1విజయపురి కాలనీలో కబ్జాకు గురైన 2 వేల 2వందల గజాల పార్క్ స్థలాన్ని కాపాడాలని 15వ వార్డు నేత తిమ్మని గిరీష్, ఎమ్మార్పీఎస్ నాయకులు బొర్రా రవి మాదిగ, నీరుడు శ్రీరాములు, పగడాల ఉమేష్, మస్కూరి సుధాకర్ లు కార్పొరేషన్ కమీషనర్ రఘు నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు పత్రికలకు ఓ ప్రకటన విడుదల జేస్తూ బాలాపూర్ గ్రామంలో 18వ వార్డులో ఉన్న సర్వే నెంబర్75/1 విజయపురి కాలనీ పార్కు స్థలాన్ని కేటాయించడం జరిగిందని, అయితే బాలాపూర్ గ్రామానికి చెందిన కొందరు నేతలు ఈ పార్కు స్థలంపై కన్ను వేసి 25 సంవత్సరాల క్రితం చేసిన లేఅవుట్లు, ఓపెన్ ప్లేస్ స్థలాన్ని పక్క ప్లాట్ల నెంబర్లతో బై నెంబర్లు వేసి దాదాపు పది డాక్యుమెంట్లతో 2200 గజాలు స్థలాన్ని, ప్రజా ప్రతినిధుల సహకారంతో యదేచ్ఛగా కబ్జాకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని షెడ్లు వేసుకుంటూ ప్రహరీ గోడ నిర్మాణం చేసి అన్యాక్రాంతం చేస్తుంటే మునిసిపల్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని, తమకు ఏమీ పట్టనట్లు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని మండిపడ్డారు. పేదవాడు 60గజాల స్థలంలో గూడు కట్టుకుంటే అడ్డగోలుగా కూలగొట్టి పర్మిషన్ లేదంటూ నానా హంగామా చేసే అధికారులు ఈ కబ్జా స్థలాన్ని కళ్ళున్న కబోదులుగా ఎందుకు మారుతున్నారని వారు ప్రశ్నించారు. వారు షెడ్డులతో ఇల్లు నిర్మిస్తుంటే ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు సందేహాలకు తావిస్తుందని మునిసిపల్ అధికారులు ఇందులో భాగస్వామ్యులు అయ్యారా అనే అనుమానం కలుగుతుందని అన్నారు. కోట్ల రూపాయల విలువచేసే పార్కు స్థలాన్ని కబ్జా చేస్తుంటే అటువైపు చూసిన పాపాన పోవడం లేదని ఇప్పటికైనా కోట్ల విలువ చేసే ఆ స్థలాన్ని స్వాధీన పరుచుకొని కబ్జారాయుళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చెయ్యడమే కాక హైడ్రాకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని వారు హెచ్చరించారు.

## స్థానిక సంస్థల్లో.. రిజర్వేషన్ కల్పించాకే ఎన్నికలు నిర్వహించాలి
### బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్



**మల్కాజ్గిరి, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో సమగ్ర కుల గణన నిర్వహించి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ గౌతం పొత్రే ను కోరిన బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్. రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ తీర్మానం, అసెంబ్లీ తీర్మానం తదుపరి జీవో నెంబర్ 26 తీసుకొచ్చి తదుపర జీవో నమోదు చేయడానికి 150 కోట్ల బడ్జెట్ ను కేటాయించి స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీ మండల ప్రాదేశిక, జిల్లా ప్రాదేశిక ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే బీసీలకు స్థానిక సంస్థలు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కుల గణన ప్రక్రియ వెంటనే ప్రారంభించి బీసీ కులాల లెక్కలు తీసి 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, లెక్కలు తేలిన తర్వాత రిజర్వేషన్ పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని 60 శాతం ఉన్న బీసీ జనాభాకు విద్యా, ఉద్యోగ ఆర్థిక, రాజకీయ రంగాల్లో అన్యాయమే జరుగు తుందన్నారు. జనాభా ప్రకారం బీసీలకు న్యాయం జరగాల్సిన అవసరం ఉందని మేం ఎంతో మాకు అంతా అని నినాదంతో ముందుకు వెళ్తున్నామని నేడు రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆందోళన కార్యక్రమం చేసి కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. రిజర్వేషన్లు పెంచకపోతే మాత్రం రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని విక్రమ్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షుడు ఇంద్రం రజక, ప్రధాన కార్యదర్శి గౌతం ప్రజాపతి, సెక్రెటరీ పూస శివతేజ, అర్జున్, జాయింట్ సెక్రెటరీ సురేష్ ప్రజాపతి, మహేష్ రజక, మనోజ్ యాదవ్ బీసీ విద్యార్థి యువజన నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి లక్ష సాయం అందించాలి

- అధికారుల నిర్లక్ష్యమే భారీ నష్టానికి కారణం
- సిపిఐ నేత భాగం హేమంతరావు
- ముంపు ప్రాంతాల్లో సిపిఐ బృందం పర్యటన



**ఖమ్మం, సెప్టెంబర్ 2(నిఘా న్యూస్):** అధికారుల నిర్లక్ష్యం అంచనా వేయడంలో వైఫల్యం ఖమ్మం నగరంతో పాటు మున్నేరు పరివాహక ప్రాంత ప్రజలు భారీగా నష్ట పోయేందుకు కారణమైందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. 30,31 తేదీలలో భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ పలుమార్లు హెచ్చరించిన మున్నేరు ప్రభావిత ప్రాంతాలలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదవుతుందని తెలిసి కూడా ప్రజలను అప్రమత్తం చేయలేదని హేమంతరావు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సహా సిపిఐ బృందం పలు ప్రాంతాలలో పర్యటించింది. వెంకటేశ్వర నగర్, బొక్కలగడ్డ,సూరీ నగర్, పంపింగ్ వెల్ రోడ్డు,ప్రకాష్ నగర్, జలకం నగర్, నాయుడు పేట,రాజీవ్ గృహకల్ప, నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీ,తదితర ప్రాంతాలలో పర్యటించారు.

ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ప్రజలను అప్రమత్తం చేయకపోవడం వల్ల వరద రావడంతో కట్టు బట్టలతో ఇండ్లు వదిలి బయటకు వచ్చారని కనీసం చేతికి అందే సామాన్లు కూడా తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడిందని హేమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిగా పాడైపోయాయని అనేక ఇండ్లు గోడలు కూలాయని ఇంటి పైకప్పులు లెగిసిపోయాయని ఆయన తెలిపారు.ముఖ్యంగా పిల్లలు పుస్తకాలు,ధ్రువపత్రాలు, ఉన్నత విద్యా వంతుల ల్యాప్ టాప్ లు కూడా ముందస్తు సమాచారం లేక పోవడంతో పాడైపోయాయని ఆయన తెలిపారు. ముంపుకు గురైన ప్రాంతాలలో ప్రతి ఇంటికి తక్షణ సాయంగా లక్ష రూపాయలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

విద్యార్థులకు యుద్ధ ప్రాతిపదికన పుస్తకాలను సరఫరా చేయాలని బట్టలు, నిత్యావసర సామాగ్రిని నెలకు సరిపడా అందించాలని ఆయన కోరారు.ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్న ప్రజలను కాపాడాలని వరద అంచనాల్లో విఫలమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజ నేయులు, శ్రీనివాసరావు, సాంబశివరెడ్డి, శశిధర్, ఇటికాల రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ ధరకే దుబాయ్ బంగారమని మోసం
### 9లక్షలు కొల్లగొట్టిన కేటుగాళ్ల అరెస్టు





**ఉప్పల్, సెప్టెంబర్2 (నిఘా న్యూస్):** తక్కువ ధరకు బంగారం బిస్కెట్లు ఇస్తామని ఓ వ్యక్తిని మోసగించిన ఇద్దరి నిందితులను ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి నగదు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించారు.ఉప్పల్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ సబ్ ఇన్స్పెక్టర్ రఘురాం తెలిపిన వివరాల ప్రకారం, సరూర్ నగర్ డాక్టర్స్ కాలనీలో నివసించే కాపీ నరేందర్ టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్నారు. అతని వద్ద వంట మాస్టర్ గా బొడ్డు ఓంకార్ చేస్తున్నాడు. అతని ద్వారా వాసు అనే వ్యక్తి పరిచయం చేయడంతో వాసు నరేందర్ తో మా దగ్గర దుబాయ్ నుండి వచ్చే బంగారం ఉందని 35 వేలకు తులం బంగారం ఇస్తామని నరేందర్ తెలపడంతో వారి స్నేహితులతో కలిసి ఉప్పల్ శిల్పారామం దగ్గర శాంపిల్ గా ఒక బంగారం బిస్కెట్ ను చూపించారు. ముందుగానే బంగారం బిస్కెట్ కొనకి ఒరిజినల్ బంగారం పెట్టి అదే బంగారం ముక్కను నరేందర్ కి ఇచ్చి చెక్కింగ్ చేసుకోమని చెప్పడంతో వారు చెకింగ్ చేయడంతో ఒరిజినల్ బంగారం గా నిర్ధారణ అయింది. తరువాత వారు 30 తులాల బంగారం కావాలని 8,95,000 లక్షల రూపాయలు అందజేశారు. నిందితులు బంగారం కలరు వేసిన కడ్డీలు ఇచ్చి మోసం చేశారని వెంటనే సరూర్ నగర్ పోలీసులకు నరేందర్ ఫిర్యాదు చేయడంతో వారు ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మోసం జరగడంతో ఉప్పల్ పోలీస్ స్టేషన్ కు కేసును బదిలీ చేశారు. ఉప్పల్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ సబ్ ఇన్స్పెక్టర్ రఘురాం కేసు ను ఛేదించి వారి వద్ద నుండి డబ్బులు రికవరీ చేసి బొడ్డు ఓంకార్,వాసు లను సోమవారం రిమాండ్ తరలించారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పకడ్బందీగా ఇంటింటికి ఫీవర్ సర్వే
### హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటి



**హైదరాబాద్, సెప్టెంబర్ 2 (నిఘా న్యూస్):** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో భాగంగా, ఆరోగ్య సిబ్బంది ఇంటింటి ఫీవర్ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని, ఇంటింటికి తిరిగి జ్వర లక్షణాలు ఉన్న వారి రక్త నమునాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షలను సకాలంలో చేయించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటి వైద్య సిబ్బందికి సూచించారు. పర్యవేక్షణలో భాగంగా కింగ్ కోటి క్లస్టర్ పరిధిలోని ఇసామియా బజార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి బాబా ఆధ్వర్యంలో సుల్తాన్ బజార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందితో, ఇసామియా బజార్ వైద్య సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటి పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాకాలం కొనసాగుతుంది కావున, ప్రజలు కాలాను గుణ వ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుందని, డాక్టర్లు, వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి, బాధితులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సమయపాలన తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఇంటింటి ఫీవర్ సర్వే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని వెల్లడించారు. బరువు తక్కువ, బలహీనంగా ఉన్న ఐదు సంవత్సరాలలోపు చిన్నారులను గుర్తించి, నగర నీలో ఫర్ ఆసుపత్రిలోని అక్షయ పిల్లల ఆరోగ్య పునరుజ్జీవం కేంద్రాన్ని తరలించాలని సూచించారు. ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్నేహిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com